Regd. No. H. Nl. 15. 12 పేజీలు 75 పైసలు 13-4-1984 శుక్రవారం

SUGUNA
వ్యవసాయమునకు
తోటలకు,
యిళ్ళపలములకు
సుగుణా
మోటార్లు, వంపు సెట్లు
ఉపయోగించండి.
Phone: 5189 Res. 5858
M/s మూర్తి యింజినీరింగ్ కం.,
సుజేతపేటరోడ్డు, నెల్లూరు-1.

ప్రజాశక్తి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 55 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 15

కర్ణ ఏజెన్సీస్
H.O. 8/1027 [illegible] B.O. 24/386 [illegible]
8/343 A [illegible] డిస్ట్రిబ్యూటర్స్ కు ఎలుగు
నెల్లూరు ఫోన్: 4545
సౌజన్య:
కోరమాండల్
సిమెంట్
నిర్మాణానికి పటుత్వానికి
సాటిలేనిది

క్రాస్ ఓటర్లపై చర్య పార్టీకే ముప్పు?

రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్. కాంగ్రెస్‌లో దాగివున్న స్వార్థపరత్వ బట్టబయలు చేసింది. అసెంబ్లీలో మెజారిటీ వున్న పార్టీ ఒక్క సీటు కూడా ఓడిపోకుండా ఎన్నికలు జరిగినట్లు తెలుగుదేశం ముఖ్యమంత్రికి అత్యంతవిశ్వాసపాత్రుడైన ఇంటిలిజెన్స్ డి.ఐ.జి ఆప్పారావు తెలిపాక, అంతటితో ఆగకుండా రాజ్యసభ ఎన్నికల్లో రహస్యంగా పార్టీ వ్యతిరేకంగా ఓటువేసిన వారిని కనిపెట్టి చర్యతీసుకోవాలని ఒత్తిడితెచ్చిన వర్గంకూడా ప్రస్తుతం సంబరపడుతున్నారు.



"ధిక్కారమును సైతువా?"
సైపక ఏమిచేతును?

క్రాస్‌ఓటు చేసింది నాదెండ్ల వర్గీయులా?

★

కౌన్సిల్‌నే రద్దు చేయాలంటూ ఎన్నికల్లో ఎట్లా పోటీ చేస్తారు?

★

శాసన సభా సమావేశాల తర్వాత కౌన్సిల్ రద్దుకోసం ముఖ్యమంత్రి నిరవధిక నిరాహారదీక్ష?

హృదయరాజాముల లేఖ

ఉద్దేశ్యంతో రాజ్యసభ ఎన్నికల్లో తమ పార్టీలో క్రాస్‌ఓటింగ్‌కు తావివ్వని వ్యక్తులపై కఠినవైఖరి తీసుకుంటామని రామారావు ప్రకటించారు. ఎన్నికలకుముందు తమ పక్షంకు కేటాయించిన రహస్య కోడ్‌ద్వారా క్రాస్‌ఓటుచేసిన వారిని కనిపెట్టామని తెలుగుదేశం లెజిస్లేచర్ పార్టీ ప్రకటించగా, ఆధునిక కంప్యూటర్ వ్యవస్థని ఉపయోగించి అధికారపార్టీలో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుసుకున్నామని ముఖ్యమంత్రికి అత్యంతవిశ్వాసపాత్రుడైన ఇంటిలిజెన్స్ డి.ఐ.జి ఆప్పారావు తెలిపాక, అంతటితో ఆగకుండా రాజ్యసభ ఎన్నికల్లో రహస్యంగా పార్టీ వ్యతిరేకంగా ఓటువేసిన వారిని కనిపెట్టి చర్యతీసుకోవాలని ఒత్తిడితెచ్చిన వర్గంకూడా ప్రస్తుతం సంబరపడుతున్నారు. అయితే ఈ రెండు పరిణామాలు పరస్పర విరుద్ధమైనవి. ముఖ్యమంత్రితో పాటు క్రాస్ ఓటర్లపై చర్యతీసుకోవాలని ఒత్తిడితెచ్చిన వర్గంకూడా ప్రస్తుతం సంబరపడుతున్నారు.

రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్, కాంగ్రెస్‌లో దాగివున్న స్వార్థపరత్వ బట్టబయలు చేసింది. అసెంబ్లీలో మెజారిటీ వున్న పార్టీ ఒక్క సీటు కూడా ఓడిపోకుండా ఎన్నికలు జరిగినట్లు తెలుగుదేశం ముఖ్యమంత్రికి అత్యంతవిశ్వాసపాత్రుడైన ఇంటిలిజెన్స్ డి.ఐ.జి ఆప్పారావు తెలిపాక, అంతటితో ఆగకుండా రాజ్యసభ ఎన్నికల్లో రహస్యంగా పార్టీ వ్యతిరేకంగా ఓటువేసిన వారిని కనిపెట్టి చర్యతీసుకోవాలని ఒత్తిడితెచ్చిన వర్గంకూడా ప్రస్తుతం సంబరపడుతున్నారు. అయితే ఈ రెండు పరిణామాలు పరస్పర విరుద్ధమైనవి. ముఖ్యమంత్రితో పాటు క్రాస్ ఓటర్లపై

రోదసిలోకి ఎగిరిన రాకేష్ రష్యాతో మన మిత్రత్వాన్నే కాక, అంతరిక్ష పరిశోధనలో మన జిజ్ఞాసను కూడా చిహ్నంగా నిలిచాడు!

ఇదొక సువర్ణ ఘట్టం!

ఏప్రెల్ 3, 1984. చల్లనిగాలులు వీస్తున్న సమయం, మన కాలమానం ప్రకారం సాయంకాలం 6-30 గంటల ప్రాంతమది. రష్యాలో కజక్‌స్థాన్‌లో బైకనూర్ ప్రాంతం. 22 ఏళ్ళ క్రితం మొదటి సారిగా యూరీ గగారిన్ రోదసి సీమలోకి అడుగుపెట్టిన యూరీ గగారిన్ బ్రహ్మాండమైన విగ్రహం చిరునవ్వుతో... అనాడు హైదరాబాద్ ఆకాశంలో తిరుగాడుతున్న ప్రతి విమానాన్ని ఆసక్తితో చూసే కళ్ళతో పరికిస్తున్న పన్నెండేళ్ళ రాకేష్ ఈనాడు స్క్వాడ్రన్ లీడర్ కమాండర్ యూరి మాలిషేవ్, ఫ్లైట్ ఇంజనీర్ గెన్నాడి స్ట్రెకలోవ్‌తో పయనించి సూయజ్ టి-11



అంతరిక్ష యాత్ర చేసిన తొలి భారతీయుడు రాకేష్ శర్మ

తో కలిసి సోయజ్ టి-11 అంతరిక్ష నౌకలో రోదసిసీమలోకి దూసుకపోతున్న దృశ్యాన్ని అవలోకిస్తూ, ఆది

1962 భారతదేశ పర్యటనలో యూరీ గగారిన్ అన్న మాటలు"... A day will come when Indian and Soviet Spacemen would go together to explore the vastness of the universe" ఆ కార్యక్రమాన్ని తిలకిస్తున్నవారి చెవుల్లో అక్షరసత్యాలుగా ప్రతిధ్వనిస్తుండగా రివ్వుమని మింటికెగసి పోయింది సూయజ్ టి-11

ఇదివరకు పాతికేళ్లుగా అంతరిక్ష యానంలో ఎన్నెన్నో ప్రయోగాలు చేస్తూ 11 దేశాల సాహసికులు అంతరిక్ష యానంలో శిక్షణయిస్తూ ప్రతిమూడు నెలలకొకొక్క అట్టివి తయారుచేస్తున్న సోవియట్ స్టార్‌సిటీ యూరిగగారిన్ స్పేస్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంతవాసులకి ఇదొక పెద్ద విశేషమైన విషయం కాకపోవచ్చు. కానీనిశ్చయంగా ఇది భారతీయ వైజ్ఞానిక చరిత్రలో కాంతులు వెదజల్లుతూ శాశ్వతంగా నిలిచిపోయే ఘట్టం. శాస్త్రీయ వైజ్ఞానికరంగాలలో కూడా భారతదేశం తన పతాకాన్ని వేగియమానంగా ఆవిష్కరించుకోవాలని తపన పడ్డ జవహర్‌లాల్ నెహ్రూ, విక్రంసారాభాయ్ వంటివారి స్వప్నాలు ఎపిలా కాశంలో విశాలంగా రెక్కలు విప్పుకొన్న రోజు అది.

అసలు 1962 లో గగారిన్ మనదేశానికి వచ్చినప్పుడే అంతరిక్ష రంగంలో భారత-సోవియట్ సహకారం గురించి చర్చించాడు. నెహ్రూ దీన్ని సాదరంగానే ఆహ్వానించినా తర్వాత చైనా యుద్ధ సంక్షోభంలో పడపోవడంతో దీనికొక సమగ్రపథకం ఏర్పడలేదు. ఆ తర్వాత జనతాపార్టీ హయాంలో మొరార్జీదేశాయ్ రష్యా సందర్శించినప్పుడు బ్రెజ్నేవ్ ఈ విషయం గురించి ఆయనతో చర్చించాడు కానీ మొరార్జీ ప్రభుత్వం దీనిపట్ల శ్రద్ధ చూపలేదు.

అయితే 1962 లో నే త్రివేండ్రం దగ్గరి తుంబాలో ఒక చిన్న చర్చిలో కొంతమంది సైంటిస్టులు కలిసి రాకెట్

అటు - ఇటు

"రసిక"

నేడు మన కీర్తిపతాక
ఏ కాలంలో
అటు అంతరిక్షన మహోన్నత
ఇటు ఇలాతలంపై రక్తస్నాత॥

అటు వ్యోమగామి "రాకేషుడు"
విజ్ఞానచంద్రికలు వెదజల్లుతూ.
ఇటు ఆర్యావర్తంపై "అతివాద మూర్ఖులు"
నెత్తుటి చేతులు పారిస్తూ.

అటు వైజ్ఞానిక శంఖారావం
ఇటు పైశాచిక హింసోన్మాదం

అటూ చూస్తున్నారు
ఇటూ చూస్తున్నారు
పాపం! సామాన్యులు
ఏమీ అర్థంకాక
వెర్రిచూపు చూస్తున్నారు
దిక్కుతోచని దీనులు.

పరీక్షకేంద్రాన్నొకదాన్ని ఏర్పరచుకొని అంతరిక్షపరిశోధనకు శ్రీకారం చుట్టారు. దీంతో ప్రారంభమైన భారతీయ అంతరిక్ష పరిశోధన 1975 ఏప్రెల్ 19 న భారతదేశం తన మొట్టమొదటి ఉపగ్రహమైన ఆర్యభట్టను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ఈ రంగంలో ఒక ప్రముఖ దశను చేరుకుంది.

ఒక సంవత్సరకాలం మాత్రమే పని చెయ్యడానికి ఉద్దేశింపబడ్డ ఈ ఉపగ్రహం ఆరునెలలు పనిచెయ్యడంతో భారతీయ శాస్త్రవేత్తల, ఇంజనీర్ల కార్మికుల శక్తి

—కొనసా 8 పేజీలో



బుజువైన విశ్వసనీయత

చెయ్యి దగ్గరలోని వైగా ఈ స్టార్టర్ అందరికీ కోరుతున్న ప్రాంతం. ఇందుకు కారణం స్పష్టమే. పుష్కలంగా పనిచేసేందుకు వీలైనంత శక్తి: మొత్తం పైన కలిగి ఉన్న, మోటార్లను 5.5 కిలోవాట్ (7.5 హార్స్ పవర్) వరకు నడిపిస్తాయి.

తయారుచేసినవారు లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

ఎమ్‌కె1 డిఓఎల్ స్టార్టర్

అధీకృత స్టాకిస్టు:

రామకృష్ణయ్య ఇంజనీరింగ్ కంపెనీ

న్యూ టాకీస్ ఎదురుగా, నెల్లూరు 524 001

అనుభవజ్ఞులైన లెక్చరర్లచే

మెటీరియల్‌లో చాల మార్పులతో, Mathematics కు ఎక్కువ టైమ్ కేటాయిస్తూ

B.E., & M.B.B.S.,

ENTRANCE COACHING (Both Media)

COACHING PERIOD 40 DAYS

అన్ని Subjects కు మెటీరియల్ యివ్వబడుతుంది.

ప్రతి 7వ రోజు పబ్లిక్ ఎంట్రెన్స్ మాదిరిగనే పరీక్షలు జరుపబడును

Admissions Are Going on

Classes from : B.E., 16th April '84

M.B B.S., 20th April '84

Estd 1970 Phone : 4843

RAJU TUTORIALS

Opp Fish Market,
Big Bazaar — NELLORE-1,

Admission Application and Prospectus can be had from our office by paying Rs. 2/-; Limited seats. Reserve your seat by paying Rs. 50/-in advance.

B.Ed., ENTRANCE COACHING FROM 15th MAY 1984.

M. S. RAJU. M.A., (Litt) B.Sc CORRESPONDENT

K. P. RAJU PRINCIPAL.



ఆనందమైన కుటుంబాలే దేశానికి శోభ

మీకు తెలుసా ?

* కుటుంబ నియంత్రణమంటే పిల్లల సంఖ్యను పరిమితం చేయటం మాత్రమే కాదు.
* దీని ధ్యేయం ఆనందమైన వైవాహిక జీవితం దాని ఉద్దేశం.
* పిల్లలు లేని దంపతులు మీరైతే, సమీపంలోని కుటుంబ సంక్షేమ కేంద్రాన్ని సంప్రదించవచ్చును.
* కావాలనుకున్నప్పుడు మాత్రమే బిడ్డను కోరుకుంటే, పిల్లల మధ్య ఎడానికి తగిన పద్ధతిని పాటించవచ్చును.
* ఇద్దరు పిల్లలు మీకు ఉంటే, కుటుంబం సంపూర్ణమైనప్పుడు అవాంఛిత గర్భం రాకుండా ఉండే శాశ్వత శస్త్రచికిత్స పద్ధతులు ఉన్నాయి.

పిల్లల మధ్య ఎడానికి పద్ధతులు :

నిరోధ్ :

గర్భధారణ జరగకూడదనుకునే దంపతులకు, ప్రత్యేకించి కొత్తగా పెళ్లయిన వారికి, ఒక బిడ్డ ఉండి మరో బిడ్డ అప్పుడే వద్దనుకునే దంపతులకు ఇది సులువైన, ఆదర్శప్రాయమైన పద్ధతి. దీనికి ఖర్చు ఎక్కువ కాదు. ఏ విధంగాను దంపతుల ఆరోగ్యానికి హాని కలిగించదు.

డయాఫ్రమ్ :

సరిపోయేదానిని ఎన్నుకొని, సక్రమ స్థానంలో అమర్చి పెట్టుకుంటే ఇది చాలా ప్రయోజనకరమైన పద్ధతి. డాక్టరు సరియైన కొలతగల దానిని నిర్ణయించిన తరువాత స్త్రీ తనంతట తానుగా అమర్చుకోవచ్చు.

కాపర్-టి :

ఇది టి (T) ఆకారంలో ఉండే గర్భాశయ సాధనం (ఐ. యు. డి.) శిక్షణ పొందిన డాక్టరు లేదా సహాయకి సిబ్బంది దీనిని స్త్రీ గర్భాశయంలో అమర్చుతారు. ఈ విధంగా అమర్చబడిన ఈ సాధనం మూడు నాలుగు సంవత్సరాల పాటు పని చేస్తుంది. వాడుతున్న స్త్రీకి అది ఉన్నదనే భావనే ఉండదు. మామూలు వైవాహిక జీవితాన్ని గడుపుకోవచ్చును. దీనిని ధరించే వారికి ఆర్థిక ప్రోత్సాహకము లభిస్తుంది.

మింగే మాత్రలు :

ఒక పేకెట్టులో 28 మాత్రలు ఉంటాయి. రోజుకొక మాత్ర చొప్పున ఋతుస్రావం పర్యంతం స్త్రీ రెండవ బిడ్డను కోరుకునేంత వరకు వేసుకోవాలి. ఈ బిళ్ల మింగినందువల్ల వైవాహిక జీవితానికి ఏ విధమైన అటంకం ఉండదు. సాధారణంగా విపరీత పరిణామాలేవీ ఉండవు. అప్పుడప్పుడు డాక్టరు చేత పరీక్ష చేయించుకోవటం తప్పనిసరి.

శస్త్ర చికిత్సా పద్ధతులు :

వేసక్టమీ :

పురుషులకు అనుభవం ఉన్న డాక్టరు జరిపే సామాన్యమైన, సురక్షితమైన శస్త్ర చికిత్స ఇది. పిల్లలు ఇంకా పుట్టకుండా ఉండేందుకు శాశ్వత పద్ధతి ఇది. దీని వలన సంభోగ కార్యకలాపంలో ఏ విధమైన మార్పు ఉండదు. ఈ శస్త్ర చికిత్స చేయించుకొనే వారికి ఆర్థిక ప్రోత్సాహం కూడా లభిస్తుంది.

ట్యూబెక్టమీ :

అనుభవం ఉన్న డాక్టరు స్త్రీలకు జరిపే శస్త్ర చికిత్స ఇది. కొద్ది కాలం పాటు ఆసుపత్రిలో ఉండవలసి ఉంటుంది. ఇది కూడా శాశ్వత పద్ధతి. విపరీత పరిణామాలేవీ ఉండవు. శస్త్ర చికిత్స చేయించుకునే వారికి ఆర్థిక ప్రోత్సాహకము లభిస్తుంది.

లాపరోస్కోపీ :

ఆధునాతన పద్ధతికి చెందిన ట్యూబెక్టమి సదుపాయాలు అనేక నగరాలు, పట్టణాలలో లభిస్తున్నాయి. ఆసుపత్రిలో ఉండవలసిన అవసరం లేదు. విపరీత పరిణామాలు ఉండవు.

అనువైన పద్ధతిని మీ ఇష్టప్రకారం ఎంచుకోవచ్చు

ఆలోచించండి!

శ్రీ రామారావుగారి ప్రభుత్వంపైన ప్రజలు, అయన పోటీచేయని ప్రతి శాసనసభా నియోజకవర్గం మద్దతున్నారు. ఏ పార్టీ స్త్రీల కియా ఉద్దేశ్యంతో చేస్తున్నారని వారు విమర్శించడమంటే దిజంచెప్పని వారమవుతాము. మా బోటి పత్రికలకు సంగ్రహమైనపరిస్థితి వచ్చినిరించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాలు తప్పు చేసుకోలేదా, కాంగ్రెస్ పాలనలో దర్మోవమ్యాపాలు లేందని అన పచ్చు, కాంగ్రెస్ లో అన్యాయాలు జరగలేదని, అక్రమాలు జరగలేదని చెప్పగలిగిన సాహసం ఎవరికుంది? కాంగ్రెస్ వారు కూడా చేసేదేమిటి ఒక కంగా, వివిధకంటే ఇంకొక విధంగా వ్యవహారం చేసేవారి అనగల వైఖర్యం ఎవరికుంది? కాంగ్రెస్ వారి మన రాష్ట్రానికి ఒకరిచ్చిన ఉదాహరణ: మొన్న ఉగాదినాడు మన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పిన ఒక మాట చాలు: ఎన్టీ రామారావుగారున్నట్లు కాంగ్రెస్ దేశానికి ఏమిచేయలేకపోవడం తప్పు; ఇందిరాకాంగ్రెస్ చేయలే దనడం సముచితంగా వుంటుందని. అంటే తనను రాష్ట్రపతిని చేసినందుకే ఇందిరాగాంధీ మంచిది; తనను ఇంతకి

సంపించి కాబట్టి ఆమె. ఆమె పార్టీ చెడ్డది. వ్యక్తిగతంలో గతిలేక, ఎక్కడో ఒకచోట ఉండి లోక్ సభకు ఎన్నిక పార్టీ అభ్యర్థిగా ఎన్నికై రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు ఆప్రభుత్వాన్ని వారిసించేసి ఇందిరాకాంగ్రెస్ ప్రభుత్వానికి అవ కాశమిచ్చినవారు సంజీవరెడ్డి. రాష్ట్రపతిగా తన అభ్యర్థి మంత్రి చేయించు ఉన్నవారు శ్రీ సంజీవరెడ్డి. పెద్దవారైన సంజీవరెడ్డిగారిని విమర్శించడం మా ఉద్దేశ్యంకాదు; కాంగ్రెస్ వారు మన రాష్ట్రానికి ఉపకారులేనా దేశం వక్కని ఉదాహరణగా వుంటుందని వుదహరించడమే.

ప్రస్తావన వచ్చిందికాబట్టి ఇక్కడొకమాట చెప్పుకోవాలి. దేశాన్ని దాస్యవిముక్తం చేసింది కాంగ్రెస్సైతే, పేరువారికి నొరు ఉచ్చి మహాపరాధం చేసింది ఇందిరాగాంధీ. ఇందిరాగాంధీ శత్రువు కూడా ఈ నగ్న సత్యాన్ని కాదనలేకపోతుంటాము. సంజీవరెడ్డిగారివంటి పెద్దలు కాదన్నా చెరగిపోని సత్యం ఇది.

అది పోనీండి. తెలుగుదేశం అధికారానికి వచ్చింది. రామారావుగారు ముఖ్యమంత్రి అయింది కాంగ్రెస్ క్షమించరానితప్పులు చేసినందువల్లనే;

ఆ తప్పులను గొంతు చించుకుని బోధిస్తూ రామారావుగారు ఆరచినందు వల్లనే; తాను లోకోత్తరపురుషుడు, ఆంధ్రప్రదేశ్ లో ప్రతిపక్షాలు లేకుండా ప్రతిష్ఠించడానికి అవతారమెత్తిన వాడు; రామరాజ్యమంటే ఏమిటో చేసిచూపించడం తన లక్ష్యమని ఆయన అభయం ఇచ్చినందువల్లనే; వీటన్నిటికీ ఆయన సినిమాగ్లామర్ తోడైనందువల్లనే. గొప్ప గొప్ప మాటలు, పరమపవిత్రమైన ప్రతిజ్ఞలు; మతిని మర్చిపెట్టే వేషాలు వేసిన రామారావుగారు చేస్తున్న పనులు

జన్మభూమి రైతు

వాటికి అనుగుణంగా వున్నాయా? ప్రజలను సరిగా మోసగించేట్లుగా లేవా? ప్రతిమాటలో, ప్రతిచర్యలో కపటము, కుట్ర ప్రతిబింబించేట్లుగా లేవా? రామారావుగారు ముఖ్యమంత్రియై పదిహేను మాసాలు దాటింది. ఆయన విధానాలు, పరిపాలన విలక్షణాన్ని ఇంకా ఆ పాత భ్రమనుండి బయటపడని సామాన్య ప్రజలు గ్రహింపుకు తీసుకరావలసిన అవసరంలేదా?

రామారావు అధికారానికి వచ్చినప్పటినుండేకాదు, రాకముందునుండి కూడా వేస్తున్న ప్రతిఅడుగు తొందర

పాటుచేకాదు, తప్పుచేకాదు అవినీతి మయంగాకూడా వుంటున్నదనడం అనాసత్యంకాదు. అవినీతి అంటే లంచం పట్టినమేకాదు. వీరి లాభ్యమైన ప్రతిపనిఅవినీతే. 1983 ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించబడినవారికి చివరి క్షణంలో తనపార్టీ టిక్కెట్ ఇచ్చి గౌరవించడంతో మొదలై జిల్లాపరిషత్తులను తనపార్టీ హస్తగతం చేసుకునేందుకు చట్టాన్ని సవరించడంతో పూర్తికాక, కృష్ణా జిల్లాపరిషత్తు చేర్మన్ పదవిని కాపాడడానికి ప్రత్యేకంగా ఆర్డినెన్సు జారీచేయడం వరకు రామారావుగారు, ఆయన ప్రభుత్వం అనుసరించిన విధానాలలో నీతి, హృదయంలేని పనులు ఎన్నిలేవు సింహావలోకనం చేసుకుంటే?

అన్నిటిని వివరవు పెట్టడం సాధ్యంకాదు; అవసరమూలేదు. తాజాగా కృష్ణా జిల్లాపరిషత్తు చేర్మన్ మీద వచ్చిన అవిశ్వాసానికి అవసరమైన దానికంటే ఎక్కువ మందే సంతకంచేసి తీర్మానం దాఖలుచేసుకొన్నారు. నెలరోజుల లోగా దానిమీద చర్చజరగాలి. స్వేచ్ఛగావదిలిపెడితే తెలుగుదేశానికి చెందిన సుంకర సత్యనారాయణ పదచ్యుతుడు కావడం ఖాయం. ఈ పరిస్థితిని గమనించి ఆయన రాజీనామాకు సిద్ధపడితే, అన్నగారు అభయమిచ్చి ఆపించారని వార్త. ఇప్పుడు

చిన్న అల్లుడుంగారు విజయవాడలో మకాంపెట్టి అధికారాన్ని, ధనాన్ని ప్రవహింపచేసిపరిస్థితినితల్లక్రిందులు చేసే ప్రయత్నంలో వున్నారు. ఆ ప్రయత్నం సఫలంకాకుండా, ఆ పదవి పతనమవకుండా కాపాడడానికి ప్రత్యేకంగా కావలసినదైనచర్య తీసుకోవచ్చునేమో. లేక పంచాయతీ మండలాల ఏర్పాటు నెపంతో జిల్లాపరిషత్తులన్నిటిని రద్దు చేయడమో జరగవచ్చునని అనుమానం దృఢంగా వ్యాపించివుంది. రామారావుగారు ఏచర్యకైనాసాహసు లనేది రుజువైన సత్యమేగదా!

జిల్లాపరిషత్తులకు సంబంధించే కాదు. తమకు వ్యతిరేకంగా వున్న మునిసిపాలిటీలనుకూడా ఏదో ఒక సాకుతో రద్దుచేస్తారనే వదంతులున్నాయి. ఆ యజ్ఞం గుడివాడలో ప్రారంభమైంది. తర్వాత ప్రాప్తం నెల్లూరిదిఅంటున్నారు. అది ఎక్కడ ఆగుతుందో చెప్పలేము.

ప్రభుత్వమే అస్తవ్యస్తమై పోయింది. ఏక్షణంలో ఎవరికి, దేనికి మూడుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. మాజీమంత్రి జనార్దనరెడ్డి గారిచ్చిన "కాంగ్రెస్ ను గెలిపించండి, రాష్ట్రాన్ని కాపాడండి" అనే నినాదాన్ని మేమివ్వడంలేదుకాని, అన్నగారి ప్రభుత్వాన్నిగూర్చి ప్రజలు ఆలోచించవలసిన సమయం ఆసన్నమైనదని హెచ్చరించక తప్పడంలేదు

రైతుల్లో ఈ వివక్షత ఎందుకు?

రైతులలోను చిన్నకారు, పెద్దకారు అంటూ వర్గాలుగా విభజించింది ప్రభుత్వం. పెద్దరైతులనందరికంటే ఎక్కువ సహాయం అందిస్తున్నట్టు ప్రభుత్వం చేస్తున్న సాయమేమీలేదు. పెద్దలలో అనర్థదాలో వచ్చినప్పుడు చిన్నరైతూ నష్టపోతున్నాడు. పెద్దరైతూ నష్టపోతున్నాడు, ఐతే ప్రభుత్వం మాత్రం చిన్నరైతులకు సహాయం అందజేస్తున్నది; పెద్దరైతును తమతిప్పలు తామే పడా

లన్నట్టు వదిలేస్తున్నది. మొన్నటి వర్షాలకు రైతులందరూ పంటకోల్పోయారు. రెండోపంట వేసుకోవాలంటే విత్తనాలు

జనవాణి

దొరకడంలేదు. ప్రభుత్వం ఎక్కడెక్కడి నుంచో విత్తనాలు తెప్పించి రెండున్నర ఎకరాలలోపు రైతులకుమాత్రం పంచి

పెట్టింది. అవి వాళ్ళు శుభ్రంగా కడిగి ఉడకబెట్టి తిన్నారనుకోండి; అది వేరే సంగతి. రెండున్నరఎకరాలపైబడిన రైతు ఎంతడబ్బు ధారబోసినా విత్తనాలు దొరకలేదు.

మామూలు పరిస్థితుల్లో అయితేసరే, చిన్నరైతుల్ని పేదరైతుల్ని ప్రభుత్వం ఆదుకోవడంన్యాయమే. కానీ ప్రకృతివైపరీత్యాలవ్వుడుకూడా ఈవివక్షత ఎందుకు? మొన్న సన్నకారు రైతులకు పంచిపెట్టిన విత్తనాలు ఎంతవరకు సద్వినియోగమయ్యాయో అధికారులొక సర్వే చేసిచూస్తే, ప్రభుత్వం ఎంతగుడ్డిగా ఈ సహాయం అందచేస్తూంది తెలుస్తుంది. పీటవరిలేని వారికి విత్తనాలు, ఎరువులు యివ్వడంకంటే దుర్వినియోగం మరొకటుంటుందా?

మొలగనూరు—టి వెంకటకృష్ణారెడ్డి

దర్గామిట్టకి లైబ్రరీ రాదా?

దర్గామిట్టవైపుగా టౌను ఎంతగానో విస్తరించిపోయింది. కానీ ఆ టువక్క ఒక మంచి లైబ్రరీకానీ, వంగీకరళాశాల కానీ లేకపోవడం పెద్ద కొరతగావుంది. ఈ రెంటిలో దేనికిరావాలన్నా ఐదు కిలోమీటర్లు రావాల్సొస్తుంది.

ఇటీవలే దర్గామిట్టలోని శ్రీ వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్ర దార్యతని ప్రభుత్వం స్వీకరించడానికి నిశ్చయించుకుంది. ఈ సందర్భంగా ఒకమాట, పోయినసంవత్సరం లైబ్రరి వారోత్సవాలలో ప్రసంగిస్తూ దర్గామిట్టవైపు గనుక ఒక లైబ్రరీకాలను ఏర్పాటుచేయదలిస్తే కళాక్షేత్రలో ఒక గదిని కేటాయించేటా మూస్తానని వాగ్దానంచేశారు జిల్లాకలెక్టరు. ఆపర్పాటేదోచేసి పుణ్యంకట్టుకోకూడదా?

నెల్లూరు — ఆర్. పి. ప్రకాష్

తిక్కన పార్కు

పట్టణాలలో అక్కడక్కడ చక్కటి

—కొనవ 7 పేజీలో

గూడూరు సత్రం

"మాకుడున్నాయి స్వగతాలు" శీర్షికతో గూడూరు సత్రం మీద మీరు రాసింది (ఏప్రెల్, 6) చదివాను. రా. వి. శాస్త్రి 'ముక్కాలు' రాయడానికి 20ఏళ్ళ ముందుగానే 'మాకుడున్నాయి స్వగతాలు' పేరుతో కీ॥ శే॥ గోపీచంద్ సమాజంలో ని 'అల్పిష్టి' విషయంమీద రాసిన కథాని కలు జ్ఞాపకంవచ్చాయి, చదివినవారి నందరికీ ఆ సత్రపు దైన్యస్థితి వెంటాడే

మేము-మీరు

లాగా చిత్రించారు మీరు. పదిమందికి ఉపయోగపడాల్సిన ఇట్లాంటి వాటిమీద ఈనాటివ్యవస్థ ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యాన్ని చూసేకాబోలు, ఇటీవలే మరణించిన ప్రముఖ ఆర్థికశాస్త్రవేత్త డా. వరో

—కొనవ 7 పేజీలో

ఇల్లు అమ్మబడును

నెల్లూరు తిప్పరాజువారివీధి 18/295 నెంబరు ఇల్లు ట్రంకురోడ్డుకు సమీపంలో డాక్టర్ మాంకొండయ్య ఆసుపత్రి ఎదురుగ సుమారు 38 అంకణముల ఖాళీ స్థలంలో 21 అంకణముల కట్టుబడి కలిగిన మిద్దెయిల్లు అమ్మబడును.

వివరములకు అదే ఇంట్లో

జి. సుబ్రహ్మణ్యంను

సంప్రదించండి.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

శుభవార్త

అన్నిరకముల రేడియోలు, టి.వి.లు మీగృహమునందే రిపేరుచేసి యివ్వబడును. టేపురికార్డర్లు రిపేరు చేయబడును

ఒకసారి 3449 కి ఫోను చేయండి.

సుబోధ్ ఏజన్సీస్

6-ఎ. ఎ. బిల్డింగ్స్

ట్రంకురోడ్డు—నెల్లూరు.

ఫోన్ నెం. కొడవలూరు : 31

72 వరి విత్తనములు

న్యూక్లియర్ సీడ్ (Nuclear seed) నుండి వృద్ధిచేయబడిన 100 శాతం మొలక (Germination) కావలసినవారు చూచు కొనవచ్చును. శాంపిల్ (Sample) విత్తనములు ఇవ్వబడును

— వివరములకు —

కొండారెడ్డి శంకరరెడ్డి

రామన్నపాలెం, కోవూరు తాలూకా

నెల్లూరు జిల్లా

ముస్తాబులో మార్పు!



పరిశ్రాంత ఆకర్షణీయమైన సీసాలలో

లోధ్ర

రాదారిరాక ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.

ఉచిత వైద్య సంపుటి కు ఈ కూపనును పూర్తిచేసి మీ పోస్టుతో పంపండి.

పేరు............


చిరునామా............

............PIN..........

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

ఓం — ఫోను : 3922



శ్రీ రామకృష్ణా యాత్రా స్పెషల్ సర్వీసు

నెం. 7/27 గోపురం వీధి, రంగనాయకులపేట

నెల్లూరు —524 001.

36 రోజుల యాత్ర : కాశీ, గయ, ప్రయాగ, హరిద్వార్, ఋషీకేష్ కాశ్మీర్, బొంబాయి, పండరీపురంతో ఈ కాశీ, కాశీ, రెండుపూటల బ్రాహ్మణ భోజనముతో అమరనాథ్, కాశ్మీర్ పోను రాను బస్సుచార్జీతో

2వ తరగతి C.T.S. టిక్కెట్టు 1-కి రూ. 3265/-

వివరములకు పై అడ్రసుకు వ్రాయండి.

రైతు పరిస్థితి అయోమయం!

చెడిపోయిన ధాన్యం అమ్ముకోలేక అవస్థపడుతున్నాడు! విత్తనాల ధర వియత్తలం చేరుకొన్నది! అదైనా దొరకక ఇబ్బందిపడుతున్నారు!

ఈ సంవత్సరం నెల్లూరు జిల్లా రైతుకు గోతిదెబ్బ పెనుదెబ్బ రెండూ తగులుతున్నాయి. ప్రకృతి అతనిమీద కన్నెర్ర చేసింది: మొదటిసారి, నాలుగుసారి. వర్షాలు కాలువల్లో పంటకు సర్వనాశనంచేస్తే, తక్కిన కాలాకాలంలో ఆరుబైటవుండగా దొరికిన వరకు నష్టం కలిగించింది. చెడిపోయిన ధాన్యాన్ని అమ్ముకోవడం ఎట్లా అనేది అసలు సమస్య. ప్రభుత్వం వర్షాల్లనున్నారు. ప్రాసెసింగ్ పెంచుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు ప్రతి గింజా కొంటా మన్నారు. నోయాలి. అవిరిని పింపారు. అధికారులు ఈ రోజు నెత్తిన రిగి మాక్రై రైతు అనారోక్యమున్నారో. తువాయూ అక్కడేవున్నారా అనిపిస్తుంది. ఇల్లా వదలి, పూడవదలిపెట్టిపోకుండా వుండాలనికాదు: చెడిపోయిన ధాన్యాన్ని చూస్తూ (ఇప్పటికి) పెట్టుకోవడమేకాదు, మంచిధాన్యంకూడా కొనే దిక్కులేక దిగుమతిరి పోయివున్నారు రైతు.

ప్రభుత్వం చెప్పతిన్న రైతుకు మాటలు చెప్పినంతగా, వర్షాలు చేసినంతగా, ఓదార్చినంతగా ప్రత్యక్షంగా వుపయోగపడలేకపోయింది: సహాయం చేయలేకపోయింది. బుధాజి సర్సిరీం విషయంకాదు: రంగుమారిన ధాన్యాన్ని అమ్మిపెట్టడంలో ప్రభుత్వం విఫలమై పోయింది. కొనుగోలు కేంద్రాలు తెరిచి తాను స్వయంగా కొనకుండా వర్తకుల్ని ఇవ్వతంలోనే తనబాధ్యత తీరిపోయిందను పోవడంతో రైతుగతి రైతుదేవుడుయింది. మిల్లర్లు చెడిపోయిన ధాన్యాన్ని కొంత కొన్నారు, కాని ఏదరకు కొన్నారు అది మాత్రం అడగకండి: ఏపోటక ధర అమ్ముకున్నా. వున్న ధాన్యమంతా కొనలేకపోయారు, తక్కువరకైనా ఇతర రాష్ట్రాల్లో గిరాకీ లేకపోవడమే. ఇక్కడ కొన్నదతకంటే అక్కడ తక్కువ ధరకు అమ్ముకోవలసిరావడంతో తాము చేతులు మడుచుకోవలసివచ్చిందని ఒక మిల్లరు అన్నారు. తాము అరవైరోజు ప్రయత్నించినా తాము ఒక్కలారీకూడా బైట అమ్ముకోలేకపోయామని అన్నారు.


అంతే ప్రక్కనున్న తమిళనాడు కర్నాటకలలో మననిధ్యం కొనేవారే లేకన్నమాట, పచ్చిబియ్యమేకాదు, కేరళలో ఉప్పుడుబియ్యానికి పైతం గిరాకీ లేదట. క్వింటాల్ రు. 400 అమ్మే ఉప్పుడుబియ్యాన్ని కేరళకు ఎగుమతిచేస్తే రూ 340 లకు అమ్ముడుపోతున్నాయని నెల్లూరు మిల్లరు ఒకరుచెప్పారు, ఇంకో

— కొరవ 11 పేజీలో



National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

NL-3430

ఇదీ సింహపురి

ట్రాఫిక్ పెరుగుతోంది— టౌన్ బస్సుల మాటేమిటి?

ఎవరి పుణ్యమోగాని, ఇటీవల టౌన్‌లో ట్రాఫిక్ రాంపరకు బాగు పడింది. ఇతర ప్రాంతాల సంగతి అటుంచి ముఖ్యంగా ఎప్పుడూ గజిబిజిగా గందరగోళంగా వుండే ఆత్మకూరు బస్టాండు ప్రాంతంలో ట్రాఫిక్ ఒకదారిన పడినట్లయింది. పొట్టి శ్రీరాములు బొమ్మవద్ద నుంచి ఆర్టీసీ నెలలి బొమ్మదాకా 'యూవేన్' ట్రాఫిక్ సక్రమ్యందీగా అమలుచేస్తున్నారు: అందువల్ల రాకపోకలకు హాయిగా వుంది. రైల్వేస్టేషన్ రోడ్డునుంచి వచ్చి గరం దాటిసర్దు ఉత్తివైపుకు తిరగడం ఇప్పుడు కుదరదు. అక్కడ తిరగాలంటే, నేరుగా పొట్టిశ్రీరాములు బొమ్మదాకా వెళ్ళిఅక్కడి నుంచి తిరిగిరావలసిందే.

అదేవిధంగా కనకమహల్, వి.ఆర్. కాలేజి ప్రాంతాలలో కూడా ట్రాఫిక్ క్రమబద్ధంచేశారు. వి.ఆర్. కాలేజిదగ్గర టౌన్‌బస్సులు నడిరోడ్డుపై ఆగుతుండేవి. ఇప్పుడు రోడ్డుకు ఆవతలగా బస్టాపు ఏర్పాటుచేశారు: టౌన్‌బస్సులు అక్కడ ఆగుతున్నాయి. ఒకరోజు బస్టాపు టవర్ క్లాక్‌వద్ద ఏర్పాటైంది. అక్కడ పెట్రోల్ బంకువారు కుదిపెంలో ఎన్‌స్పెక్టర్ కట్టిస్తారట కూడా!

ఇకపోతే మద్రాసుబస్టాండు ప్రాంతంలో మరికొంత ట్రాఫిక్ సంస్కరణ జరగాలి. ఐదురోడ్లకూడలిఅది. ఎప్పుడూ రామందాడిగా వుంటుంది. ఇక్కడ మగ్గురు ట్రాఫిక్ కానిస్టేబుళ్ళువేసి వాళ్ళెప్పుడూ అప్రమత్తంగా వుండేట్లు చేస్తే తప్ప, అక్కడ ట్రాఫిక్ బాగుపడే అవకాశం లేదు.

మొత్తమ్మీద ఈమధ్య టౌన్‌లో ట్రాఫిక్ మెరుగవుతున్నందుకు పోలీసులను మెచ్చుకొందాం: ఈ మెరుగును కరిగిపోనివ్వకుండా చూస్తారని ఆశిద్దాము.

○ ○ ○

ట్రాఫిక్ సరే, కాస్త మంచిదారిలో పడింది: కాని ఈ టౌన్‌బస్సులను మాత్రం పాతిక్తూ వాట్ని సృష్టించిన బ్రహ్మదేవుడు (బ్రహ్మదేవుడు సృష్టించాడా, యమధర్మరాజు సృష్టించాడా?) కూడా బాగుపర్చలేడేమోననిపిస్తున్నాయి ఎన్నిసార్లు రాసినా ప్రయోజనం లేదు. రాసిరాసి మాకు విసుగు కలగడమేతప్ప, ఏలినవారికి మాత్రం చీమకుట్టినట్టయినా వుండడంలేదు.

ఒక్కొక్క బస్సులో మూడు నూటయాభై మందిని పశువుల్ని తోక్కినట్లు తొక్కుతుంటే, ఈ ట్రాన్స్‌పోర్టు అధికారులు కళ్ళకు గంతలు కట్టుకొన్నారా? ఎంత టౌన్ బస్సు అయితేమాత్రం ఆ పేంచున్నతపమానాలా. అంతా పోయా లేకుండా జనాన్ని ఎక్కించడానికి ఇంతకంటే ఎక్కువ మంది ని ఎక్కించరాదన్న నియమంలేదా? దాన్ని ఉల్లంఘిస్తే నేరం కాదా ఈ టౌన్ బస్సులకు.

పైగా ఆ స్టీరింగులు పెంచటం మని ఐదే ఖాళీలుండా వస్తేను: వాటికంతే

— కొరవ 10 పేజీలో

జీతాలివ్వలేదు-
భత్యాలసలే లేవు!
నియామకంలో
అన్నీ అవకతవకలే!
సెలవుల తర్వాత
ఉద్యోగాలు
ఉంటాయనే
నమ్మకమూ లేదు!

స్పెషల్ టీచర్లది వెట్టిచాకిరియే!

ప్రత్యేక ఉపాధ్యాయులంటూ ఒక కొత్తరకం జాతిని సృష్టించింది ఆటీవల ప్రభుత్వం. పల్లెల్లో ఒంటిరేవద్దుగా పదు మున్న ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండో టీచర్ని నియమించి, ఆ స్కూళ్ళను గాడి మంచిదారికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ స్పెషల్ టీచర్లను నియమించారట. ఉద్దేశమైతే బాగానే ఉంటుంది. ఆచరణలోకి వచ్చేసరికి అన్నీ అవకతవకలే. అంతా అన్యాయమే.

జిల్లాలో మొత్తం 1818 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయట. అందులో మున్నూట యాభై పిల్లలకుపైగా ఉన్న స్కూళ్ళను వదిలేస్తే మిగతావి 1477 అట. అంటే మొత్తం సింగిల్ టీచరు స్కూళ్ళలో మున్నూటికి పైగా భాగం ఇవేనన్నమాట. ఇలా చిక్కులుపడుతున్న స్కూళ్ళకు రెండో టీచరు కాదు, మూడో టీచర్ను వేసినా ఎక్కువేమీకాదు.

మనజిల్లాలో దాదాపు 1131 మంది ప్రత్యేకటీచర్లను నియమించదలచుకున్నామన్నారు. ఐతే అంతమందిని నియమించి నట్లులేదు; యిప్పటికి యింకా కొన్ని ఖాళీలున్నట్లున్నాయి. అక్టోబరులోకాలో ఈ టీచర్ల నియామకానికి సంబంధించి ఉత్తర్వులు వచ్చి, నియామకాలు జనవరిలో జరిగాయి. ఆదరి టీచర్లమాదిరి డి. ఎ. లు, గిమ్మెలు ఏమీలేకుండా, మొత్తంగా రూ 300 లు కాబోలు నెల జీతం నిర్ణయించారు. అసలు టీచర్లతో పోల్చితే, ఇది చాలా తక్కువేననుకోండి. ఐనా దానికేమిటంటే. ఆ ముష్టి మూడువందలు కూడా యింతదాకా యివ్వలేదట. మూడునెలలు గడిచిపోయాయి; ఈనెల 18 తేదీతో స్కూళ్ళు మూసేస్తున్నారు. ఇంతదాకా జీతాలివ్వలేదంటే, ఎంత అన్యాయమో చూడండి.

మరొక అన్యాయమేమిటంటే, రేపు ఏప్రిల్ 18 తేదిన సెలవిచ్చేస్తుంటే

—కాలవ 10 పేజీలో

ఎన్ని ఇస్తున్నారు?

కిలో రెండురూపాయల బియ్యం మనిషికి ఐదు కిలోల చొప్పున 25కిలోల వరకు ఇవ్వాలి. ఈ విధంగా అన్ని గ్రామాలలో ఇస్తున్నారా? ఇవ్వకుంటే ఏ విధంగా ఇస్తున్నారు? మాకు తెలిసినంతవరకు మెట్టతాలూకాలోని కొన్ని గ్రామాలలో పదహారుకు నెలకు ఒకటిన్నర కిలో చొప్పున మాత్రం ఇస్తున్నారని తెలిసింది. అందువల్లనే ఎక్కడెక్కడ ఏ విధంగా ఇస్తున్నారో వ్రాయగలిగితే ప్రభుత్వదృష్టికి తీసుకురావడానికి వీలుంటుంది. ఉపేక్ష చేయకండి; వ్రాయండి.

—సం. జ. రై.

పంచాయతీ నిధులన్నీ ఉద్యోగుల జీతాలకే సరిపోతే...!

గ్రామపంచాయతీల్లో పనిచేసే ఉద్యోగుల్ని ప్రభుత్వోద్యోగులుగా గుర్తిస్తూ 1981 మార్చినెలలో ఉత్తర్వు జారీ అయినా, వారి జీతభత్యాల బాధ్యత ప్రభుత్వానిదే అయినా, ప్రభుత్వం మాత్రం ఆ బరువు తన మీద వేసుకోకుండా పంచాయతీ కార్యక్రమాలమీదే రుద్దుతోంది. అన్యాయమైనదని ఎల్లాయపాళెం సర్పంచ్ శ్రీ గంధవరపు బాలకృష్ణారెడ్డి రాస్తున్నారు.

అసలు సంగతేమిటంటే, 1981 మార్చి 20 తేదీన ప్రభుత్వం ఒక జి. ఓ. జారీచేసింది. అందులో గ్రామపంచాయతీ ఉద్యోగులందరినీ ప్రభుత్వోద్యోగులుగా గుర్తించడం జరిగింది. అంతటితో ఆ ఉద్యోగులకు జీతభత్యాలు చెల్లించేభారం తొలగిపోయిందిగదా అని పంచాయతీలు సంతోషపడ్డాయి. పంచాయతీల ఆదాయంలో ఎక్కువభాగం ఈ ఉద్యోగుల జీతాలకే సరిపోతుండడంవల్ల, అభివృద్ధి పనులు చేయలేక చెడ్డపేరు తెచ్చుకొంటుండిన పంచాయతీలు ఈ ఉత్తర్వుతో ఊపిరి పీల్చుకోవచ్చునని ఆశించాయి.

ఐతే ఆశ కొన్నాళ్ళకే. అయినది పేరుకే. పంచాయతీ ఉద్యోగులకు నెలనెలా పంచాయతీ నిధులనుండి జీతాలు తీసుకోవాలి; కొంతకాలంతర్వాత ఒక్కసారిగా ఆ మొత్తాన్ని ప్రభుత్వం పంచాయతీలకు చెల్లించగలదని జి.ఓ.లో ఒక మెలిక ఉందట. దీంతో ఏళ్లకు నెలల తరబడి ఉద్యోగుల జీతాలు పంచాయతీ నిధుల్నుంచి చెల్లించడం; తర్వాత గ్రాంటు వస్తే దాన్ని పట్టడం; మళ్ళీ తిరిగి ఆరు నెలలదాకా తమనిధులనుండి జీతాలు చెల్లించడం. ఇదే జరుగుతూంది. జీతాలివ్వకుంటే ఉద్యోగులకు ఇబ్బంది; ఇస్తే పంచాయతీ నిధులు ఖాళీ, మరే పనులకూ అవకాశాలుండవు. ఈ చక్రబంధంలో చిక్కుకొని సర్పంచ్‌లు అవస్థపడుతున్నారని బాలకృష్ణారెడ్డి అంటున్నారు.

ఎల్లాయపాళెం పంచాయతీలో 1982-83 సంవత్సరానికి జీతాలకింద రు.8,039లు ఖర్చయిందట, ప్రభుత్వం రెండుసార్లుగా మొత్తం రు.5,695లు చెల్లించిందట; ఈ రోజుకూ యింకా రు.12,344లు బాకీఉందట. ఇట్లా పంచాయతీ నిధులను జీతాలకు ఖర్చుచేస్తూపోతే, ఇక గ్రామాభివృద్ధి కుంటుబడక ఏమవుతుంది. అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

బాలకృష్ణారెడ్డి వాదన సబబుగానే వుంది. పంచాయతీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించినతర్వాత వాళ్ళ జీతాలుకూడా ప్రభుత్వమే చెల్లించాలి. మేము ఎందుకివ్వాలి అని సర్పంచ్‌లు తిరగబడితే ఏమవుతుంది? అప్పుడైనా ప్రభుత్వమే చెల్లించాల్సివుంటుందికదా! పంచాయతీలకు ఇబ్బందిగావున్న ఈపద్ధతిని వెంటనే మార్చడం అవసరం.

జిల్లా వార్తలు

గూడూరు రైతు కోర్కెలు

వరదదెబ్బతిన్న గ్రామాల వర్గీకరణలో గూడూరును 'సి' జాబితాలో చేర్చడం అన్యాయమని; గూడూరు ప్రాంతం అకాలవర్షాలకు తీవ్రంగానష్టపోయిందని; కాబట్టి దాన్ని 'ఏ' జాబితాలో చేర్చి, వెంటనే సహాయం అందించాలని గూడూరురైతుసంఘం 1తేదీ శ్రీ పెరమా రెడ్డి శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది. వరదనష్టాన్ని అంచనావేయడం, సహాయంఅందించడం రాజకీయ పక్షపాతంతో జరుగుతూందని కూడా ఆ సంఘం విమర్శించింది.

రైతు సంఘానికి గౌరవాధ్యక్షుడుగా శ్రీ పెరమారెడ్డి శ్రీనివాసులురెడ్డి, అధ్యక్షుడుగా శ్రీ వాకాటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఏలూరు రమణారెడ్డి, కార్యదర్శిగా శ్రీ కోసూరు వెంకటస్వామి, కోశాధికారిగా శ్రీ మమిడాల రామకృష్ణారెడ్డి ఎన్నికయ్యారు.

మేనేజరులేని వెంకటగిరి సమితి

వెంకటగిరి సమితి ఆఫీసుకు రెండు నెలలుగా మేనేజరులేరు. శ్రీ పి. మల్లికార్జునం జనవరి నెలాఖరున రిటైరయ్యారు; అప్పట్నుంచి మేనేజరుస్థానం ఖాళీగా ఉంది. సమితి కార్యాలయంలో మేనేజరు లేకపోవడమంటే, మనిషికి తలకాయలేనట్టే. ఐనా ఉద్యోగాలకోసం జనం అల్లాడుతుంటే, ఉన్న ఖాళీను కూడా భర్తీచేయకపోవడం ఏమిటి?

అవీ - ఇవీ


ఆత్మకూరుతాలూకా సంగిపాడులో 31 తేదిరాత్రి అల్లంపాటి శేషారెడ్డి అనే రైతు యింట్లో దొంగలుపడి, ఆయన భార్యమెడలో నగలు దోచుకపోయారట.

—కాలవ10 పేజీలో

ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం
(రిజిస్టరు నెం. K. 882) ఆత్మకూరు 524 322
నెల్లూరు జిల్లా
పబ్లిక్ నోటీసు


ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థవారు ఆత్మకూరు తాలూకాలోని వారి స్థిర చరాస్తులను (33/11 కె.వి. సబ్‌స్టేషన్లు. H.T. సర్వీసులు మినహా) గ్రామీణ విద్యుదీకరణ, విద్యుత్ పంపిణీ, సరఫరా నిర్వహణ, రెవిన్యూ బిల్లుల వసూలు వగైరా అన్ని కార్యక్రమములను ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘమువారికి 1-5-84 తేదిన బదలీ చేయుటకు నిర్ణయించినారు. కావున ఆత్మకూరు తాలూకాలోని విద్యుత్ వినియోగదారులు, క్రొత్త సర్వీసులు కావలసినవారు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన అన్ని విషయములకు 1-5-84 తేది నుండి సహకార సంఘమువారిని సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

ఎస్. గురుమూర్తిరెడ్డి
మేనేజింగ్ డైరెక్టరు

FANTASTIC OFFSEASON DISCOUNT
ALLWYN REFRIGERATORS
WITH HITACHI Compressors


REDDY & REDDY TRUNK ROAD, NELLORE. Phone:3666

దంతవ్యాధి నివారణకు
చిగుళ్ళ పటుత్వమునకు
రుషీకేష్ హిమాలయా మూలికలచే
శివానంద ఆశ్రమంలో తయారుచేయబడిన
శివానంద పండ్లపొడి
నెల్లూరులో అన్ని మెడికల్ అండ్ ఫ్యాన్సీషాపులలో దొరకును.
ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్స్:
పుట్టా రంగయ్య శ్రేష్ఠి సన్స్
18/861; మండీవీధి
కడప -- 516 001

All types of Tape recorders, Radios, Stereosystems Cassettes readily available
Authorised Main Dealer
PHILIPS

REDDY & REDDY
Trunk Road - NELLORE.
Phone: 3666 Res. 5001

నెల్లూరు వాడచ్చేలు
విమర్శకుడు

మునిసిపాలిటీలో ప్రభుత్వ జోక్యం

చేర్మన్ల అవిశ్వాసంతో దించి, కేయ ది శైనప్రేర్మగారు హైదరాబాదులోని ఒక హోటల్లో నెలరోజులపాటు మకాం చేసి, ముఖ్యమంత్రిమెంట వివా వార్లో విజనజటా తిరిగి వివరించాయి; నేకొక్కి అనుమంచు చందనైంది.

ఇప్పుడు అవిశ్వాస ప్రయత్నం మానేసి, హోటల్ మకాం కూడా ఎత్తేసి, ఇంకో విలాసవు హోటల్లో మకాం వేసి, ఆ వద్ద మునిసిపల్ కౌన్సిల్ నే రద్దు చేయించాలనే విశ్వప్రయత్నం లో వున్నారని రాజకీయవార్త. అది పెద్దపని కాబట్టి, దానికంటే ముందు మంచి కార్యక్రమాన్ని ప్రారంభించారట. ఏమిటయ్యా ఆ పవిత్ర కార్యక్రమం అంటారా, మునిసిపల్ అధికారి తనకు వరివనవేస్తే గుంటు మార్పించటం, ఖు.కి.సి అయిన ని. గోపాలరెడ్డితో ప్రారంభమైంది; మంత్రి వాకెంట్లకు నెల్లూరులో లీజనం పెట్టి 4.2.84తేది అతన్ని అనుమంచి హైదరాబాదుకు వేయించారు; 15.2.84 మళ్ళీ అనుమతి వేశారు; 20.2.84తేది తిరిగి హైదరాబాదు వేశారు, ఈ రెండో బదిలీ కారణం రాజకీయ్యమేనని అన్నారు, ఇది వరిపాలనా. పాపా మీరే చెప్పండి!

ఇప్పుడు ఎ.ఎం.ఇ. రామచంద్రారెడ్డిని హఠాత్తుగా బదిలీ చేశారు; శిరాండువద బదిలీ చేశారు, అంతేకాదు, ఆయన్ని నెల్లూరుజిల్లాలో నేకాక, నెల్లూరుకు దరిదాపుల్లో ఎక్కడా వేయవద్దని లీవ్ ఇంజనీరుగారు ప్రత్యేకంగా వ్రాశారట, బదిలీ చేశారు. దాగుంది; ఏకపక్షంగా ఆవశం వేయమనడానికి అతనిమీద ఆరోపణలేమైనా వున్నాయా? లేనప్పుడు ఆ విధంగా వ్రాసే అధికారం చీఫ్ ఇంజనీరుకు ఎవరిచ్చారు?

హామయూాజా అని, ఆఫ్టరాల్ ఒక రెవిన్యూఇన్స్పెక్టరుకు అతన్ని నిబంధనలకు విరుద్ధంగా వేరేకోరారు బదలీ చేశారు,

అన్నగారిమున్న స్వచ్ఛమైన, పరమ పవిత్రమైన పరిపాలన; నెల్లూరు మైన్ చేర్మన్ విజయైన, పౌర శ్రేయోదాయకమైన కార్యకలాపాలు ఇవీ అవధరించండి!

దొంగలుపడిన ఆరు నెలలకు...!

—అన్నసామెతగావుంది ఫిబ్రవరిలో వచ్చిన వరదల వెల్లువకు నష్టపోయిన ప్రాంతాలను చూడడానికి ఏప్రెల్ లో కేంద్ర అధికారులబృందం రావడం! వ్యవసాయశాఖకు చెందిన ముగ్గురు ఉన్నతాధికారులు- శ్రీ కె. ఆర్. దండపాణి, శ్రీ ఎం. హెచ్. బాబు, శ్రీ ఎం. ఎల్. మాధుర్ - వచ్చారు; 11, 12 తేదుల్లో ఇటు కావలి నుంచి, ఇటు సూళ్ళూరుపేటదాకా, వరద దెబ్బతిన్న ప్రాంతాలను చూసివెళ్ళారు.

ఐతే వీరెంత విస్తారంగా పర్యటించినా, రెండునెలలతర్వాతఏమివుంటుంది; ఏమితెలుస్తుంది? తెగిన చెరువులు చూడొచ్చునుకోండి, అంతకన్నాఎక్కువగా పంటనష్టం జరిగిందే; దాన్నెట్లా అంచనా వేసుకోగలరు!

ఇంతకూ ఇది ప్రాథమిక పరిశీలన బృందం మాత్రమేనట, సీనియర్ అధికారుల బృందం త్వరలో రాబోతుందట; ఆ బృందానికి ముందుగా వివేదిక అందజేయడమేనట ఈ బృందంపని!

ఒక్కడు తినగలడా?

నెల్లూరు కోఆపరేటివ్ కన్జూమర్ స్టోర్లో గుట్టుచప్పుడు కాకుండా ధాన్యం పర్మిట్లలో లక్షలకు లక్షలు ఒక వ్యక్తి భోంచేశాడని ఒక వార్త గుప్పుమన్నది. వుత్త పుకారు కాదు, ఆధారాలతోటి పిటిషన్ కూడా పెట్టబడినట్లుంది.

అంత పెద్దమొత్తం రామచంద్రంనాయుడుగారొక్కరు భోంచేయడానికి ధైర్యం వుంటుందా? భాగస్తులెంది తీరాలి. వారెవరో కూడా చూడండి.

ఏమైనా ఇది పెద్ద గోల్మాల్, కలెక్టరుగారు దర్యాప్తు జరిపించటం అవసరం.

పంచాయతీ ఉపఎన్నికలు


మూచర్లవారిపాలెం పంచాయతీ అధ్యక్షుడుగా గత సంవత్సరం ఓడిపోయిన శ్రీ పూండ్ల దశరథరామరెడ్డి మొన్న ఏకగ్రీవంగా ఎన్నికైనాడు ఈ ఏకగ్రీవత శ్రీ నాయుడు దశరథరామరెడ్డి కృషి, గ్రామ సమైక్యతా సంకల్పం ఇది, హర్షణీయం.

పూండ్ల దశరథరామరెడ్డి తన అర్హతను అంతస్తును ఎరిగి మాట విలకడతో వ్యవహరించగలిగిన మంచి వ్యక్తి.

ం ం ం

కనుమూరు సర్పంచ్ ఎన్నికలో ముగ్గురు ఎం.ఎల్.ఎ.లు– ఆనం తంత్రి తనయులు, ఎం. వెంకయ్యనాయుడుగారు స్వయంగాదిగి ప్రచారంచేసి హోరాహోరి పోరాటంలో తమ అభ్యర్థిగా శ్రీ కోటా జత్తిన మస్తానయ్యను 184ఓట్ల మెజారిటీతో గెల్పించుకున్నారు. మస్తానయ్య యోగ్యుడు.

—తరువ 7 వ పేజీలో



ఇదీ హరిజన జాతీయస్థాయి బ్రహ్మాండమైన ఎగ్జిబిషన్!

నిన్న (12 తేది) సాయంత్రం పోలీస్ మైదానంలో ప్రారంభము కుందని విపరీతంగా ప్రచారం చేసుకొన్న జరిగిన హరిజన సాంస్కృతిక సమాఖ్య వారి జాతీయస్థాయి ఎగ్జిబిషన్ దివ్య స్వరూపం ఇది. 12 తేది మధ్యాహ్నం 2 గంటల సమయంలో తీయబడిన ఈచిత్రంలో నాలుగు చవుకగడలు, ఎగ్జిబిషన్ అనే పేరుతోవున్న ఒక గుడ్డపేలిక తప్ప ఇంకేమీ కనపడవు. హరిజనవారి విజయానికి ఇంతకంటే ఏమి నిదర్శనం కావాలి?

ఇల్లు, మాగాణిభూమి అమ్మబడును

నెల్లూరుకు దగ్గరైన నార్తురాజుపాలెం సెంటర్వద్ద, కలిగిరి రోడ్డు ప్రక్క పాకురంగల, చెల్లబాయింటు సౌకర్యముగల 3 కార్లుపండు 7 ఎకరములు మంచి మాగాణి భూమి అమ్మబడును.

పై భూమికి దగ్గర 100 అంకణములు స్థలములో 16 అంకణములు కట్టబడిగల మిద్దె ఇల్లు, మంచినీటి వసతి, బావి, పశువుల కొట్టము, కరెంటు అన్ని వసతులుగల ఇల్లు అమ్మబడును.

వివరములకు వ్రాయుడి :- ADVT BOX No. 339

C/o ZAMIN RYOT, NELLORE

హైద్రాబాద్‌లో లాభదాయకమైన
స్టోన్ క్రషింగ్ ఫ్యాక్టరీ అమ్మబడును

సంవత్సరానికి 3-4 లక్షల నికరాదాయంతో బెల్ట్ కన్వేయర్ వంటి పరుపాయున్న అత్యంతాధునికమైన స్టోన్ క్రషింగ్ పరిశ్రమ, దాని గవర్నమెంటు అప్రూవల్స్, తదితర పర్మిషన్లతోసహా అమ్మకమునకు సిద్ధముగా వున్నది. అన్నపూర్ణ స్టూడియోస్‌కు 4 మైళ్ళదూరంలో, రోడ్ నడుపాయంతో వున్నది. 6-8 లక్షలు పెట్టుబడి గలిగి, మంచివ్యాపారం చేయదలెవనే ఆసక్తిగలవారు వెంటనే ఈ క్రింది అడ్రసుకు తెలుపండి.

ADVT. BOX NO. 353

జమీన్ రైతు-నెల్లూరు

శ్రీ తుమ్మగుంట అయ్యప్పస్వామి దేవస్థానం
మహాకుంభాభిషేకం



22-4-84 ఆదివారం — శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహాకుంభాభిషేకం

తుమ్మగుంట గ్రామంలో స్వామివారి దేవస్థానమందు జరుగును. అందరైన పై దైవకార్యక్రమములో పాల్గొని స్వామివారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

శుభకర్తలు : శ్రీ బత్తిన కుమారస్వామిరెడ్డి
శ్రీ నెల్లూరు రామచంద్రారెడ్డి
శ్రీ పూండ్ల వెంకురెడ్డి

—పాలకవర్గం.

ఫోన్: 4594

రైతులకు లాభదాయకమైన లూబీ ఎలక్ట్రిక్ మోటార్లు



ఎల్లవేళలా నీరు అందించడంలో సాటిలేనిది

రైతులపాలిటి కల్పతరువు 'లూబి'

అద్భుతమైన ఫలితాలనకోం 'లూబి'

లూబీ ఎలక్ట్రిక్ మోటార్లు పంపుసెట్లు, మోనోబ్లాకులు

అనిశ్చితమైన విద్యుత్ ప్రసారవేళలలోకూడా నమ్మకముగా

సంతృప్తికరంగా పనిచేయును

నెల్లూరు జిల్లాకు పంపిణీదారులు :

రాధాకృష్ణా ఎంటర్ ప్రైజస్

సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు-524 001.

నెల్లూరు ముచ్చట్లు (6 వ పేజీ కొరవ)

ఎస్. ఐ. దొరికాడు!

గూడూరు పురపరిషద్ పరిధిలో వెలసిన చెక్ అండ్ చిప్ 11 శాఖల పొదుపుకాంతి ఆదివారం రాత్రి ఘనంగా ప్రారంభించడంతో చక్కగా చిక్కిపోయాడు: అతనికోసం సినిమా, అంకమ్మ అవే వేషాలు వైరిచ్చినాకూడా ఎవిరివారు వంచేసి వచ్చారు.

అక్కడ్నుంచొచ్చినవెంటనే ఒక్కగానొక్క కుమారుడు రూ 800 ల ఖరీదుగల కొండంతగా వచ్చుకున్నారట. అందరం ఎస్. ఐ. తీసుకోలేదు. వైరల్ తీసుకొండంతివారట. ఐతే ఆ మిత్రుడు చెప్పడానికిలేదుట.

పట్టాలు తప్పిన గూడ్సు

మద్రాసునుంచి విజయవాడ వెళ్తున్న గూడ్సు 12 కేరి తిరుపతి కావలి మధ్య శ్వరదోషోపరి వచ్చాం తప్పింది. ఎట్టాగరిగింతో రైలుదుగవి. అపు పెద్దలూహ్రిరి వచ్చాంతప్పి ప్రక్కనుంచి పోగోయి. మొత్తమారం ఆరగిలోయిం దని భయపడి రైల్లోనుంచియాకిన గార్డును చెల్లుబడిగిలాయిట.

WEBERS MONTESSORI & ENGLISH MEDIUM SCHOOL

(MANAGED BY WEBERS EDUCATIONAL TRUST)

OUR OBJECTIVES :

1. Education to be in accordance with the nature and abilities of the child.
2. Harmonious development of body, mind and heart.
3. Experience and experiments to be the basis of learning.
4. Discipline to proceed from the life of school as a whole.
5. Educational programmes to foster an admiration for ancient cultures.

METHODOLOGY :

1. Individualistic teaching.
2. Library of appropriate books will be maintained in every class room.
3. Arts and Crafts will be given importance.
4. Frequent exhibition of Vedio Film Shows on various subjects appropriate to every class.
5. Computer will be used whenever apllicable.

EXAMINATIONS :

The students will be trained to appear for ICSE (10th Std) and ISC (12th Std conducted by the Council for Indian School Certificate Examinations, New Delhi.

ENTRANCE TESTS FOR ADMISSIONS WILL BE CONDUCTED ON THE FOLLOWING DATES

U K G	23-4-84	4th Std	27-4-84
1st Std	24-4-84	5th Std	28-4-84
2nd Std	25-4-84	6th Std	30-4-84
3rd Std	26-4-84	7th Std	1-5-84

Children of 2 1/2 to 3 Years age will be admitted in Montessori Course. On Completion of 6 years of age, they will be promoted to 2 standard directly.

ADMISSION TO MONTESSORI AND U K G CLASSES WILL BE DONE FROM 5-4-84 ONWARDS.

Hostel Facility Available

Conveyance will be arranged for Children from Vaviletipadu, Varigonda T P. Gudur, Villages on Muthukur Road and from Kovur, Rajupalem and Ramannapalem.

Seats in any Section Restricted To 20 Only

Detailed prospectus and Appliication Form, may please be obtained by sending Rs 10/- by M O or by pay of cash to

The Headmistress
Webers Montessori and
English Medium School
GUPTA BHAVAN
Near Venkateswara Talkies
NELLORE-3

వస్తుంచేదు: కైక్కాకపోలను అంక రాయుహేత్రం ఇ గించి.

ప్రమాదపు దాపులో రాజకీయాలా?

దకాశ భూస్థాపిదర్శిషేక సూర్ దాపా (16) కేరి సాయంత్రం 6 వర్ హైదరాబాద్ కీ ప్రాణవిపిలంలో దూకాలు: ప్రమాదవార్త్త ప్రాదాది

నుప్రీం సన్మానం



నుప్రీంకోర్టులో 'హిందు' విశేషరిగా ఇరవయ్యేళ్ళు పూర్తిచేసిన సందర్భంలో ఇటీవల ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై.వి. చంద్రచూడ్‌గారి అపూర్వసన్మానం అందుకొన్న గూడూరీయుడు

టి. పద్మనాభరావు

కోల్పోయాడు. ఎవ్వరికీ తెలియకు, టాంపులో చేతులు కనపడడం ఎవరో గమనించిచూడగా అతను మరణించి వున్నాడట. శవాన్ని బైటకుతీసి, వెంటనే కోట పోలీసులకు రిపోర్టు చేశారట. మరు రోజు వుదయం గూడూరు సర్కిల్ ఇన్స్‌పెక్టరు వచ్చి పంచాయితీ జరిపి, శవాన్ని మిద్దాత్మకూరుకు చెందిన అతని తండ్రికి అప్పగించాడట. 6 తేది శవం ఖననం చేయబడింది, 8 తేది ఒక రిపైర్డ్ కానిస్టేబిలు పుంసుపెట్టాడట. ఆఅబ్బాయి తండ్రిని విచి, విచ్చోడా పద్మనాభరెడ్డి మీద ఆరోపణతో ఒక రిపోర్టు ఇచ్చి వుంటే వేనకపేరు పీ ముందు తెచ్చి కుమ్మరించివుండరా అని సంహా చెప్పాడట. ఎవరికైనా ఆశేకదా, ఆ ముస్లిం తండ్రి పోలీసులకు 8 తేది రిపోర్టు ఇచ్చాడట. 7 తేది రాత్రిదారు శవాన్ని బైటకు తీసుంచి పోస్టుమార్టెమ్ జరిపించారట. పీటిలో మునిగినందువల్ల చావు అని తేలిందని చెప్తున్నాడు.

దేవసేన హత్య- ముగ్గురి అరెస్టు

వెంకటాచలం నమిలిచెందిన చవటపాలెంలో మార్చి 16 తేదిన దేవసేనను హత్యచేశారన్న అనుమానంమీద ఆమె భర్త నర్రా వెంకటేశ్వర్లు, అత్తమామలు వస్తానమ్మ సీతారామయ్యలను అరెస్టు చేసి కిమాండుకు పంపాము. ఐదునెలల క్రితం పెళ్ళయిన దేవసేనను ఈ గాది కావాలని ఐదువేలు తీసుకరమ్మని ఆమె భర్త, అత్తమామ వేధించారని; ఆమె తీసుకరాకపోగా ఇనువచువ్వలతో కొట్టి పంపారని ఆమె అక్క భర్త కె. మాల్యాద్రి 22 తేది పోలీసుకు ఫిర్యాదు చేశాడు దేవసేన ఎండ్రిన్ త్రాగి ఆత్మ హత్య చేసుకొన్నదని చెప్పి. అ వ్వ టి కన్నుడు ఆమె శవాన్ని దహనం చేసేశా రని కూడా ఆ రోపణ చెస్తున్నాడు. ఆత్మ హత్యయితే పోలీసుకు తెలియజేయడం, పోస్టుమార్టెమ్ వగైరాయి ఐకగాలికదా: అవేపి జరక్కుండా అవరాదరా తగల బెట్టేశారట. ఆఅమ్మాయికి తల్లివుంది: తండ్రిలేడట. వారంరోజులంకర్వాత ఆమె అక్క-భర్త మద్రాసునుంచివచ్చి ఈ పొరంతెలిసి పోలీసుస్యాదు చేసేదాకా దీన్నిగూర్చి అనుకున్నవారే లేరంట్లో: ఇప్పటి నిజమేమిటో చెప్పుకావిలవరూ

మొంతుక్కరావటంలేదంటే ఎంత బాధ ఉమో మాకంది.

గ్రామోదయం

ప్రభుత్వం నోటిక గ్రామోదయం పథకానికి నంబంధించి జూన్ 1985 12వ నెల్లూరులో నిర్వహించింది.

రేడియో టి.వి. ఒక్కో బిట్లామై పాంది. ఫారెస్ట్ బీట్ లో ఖనిజపురం పాయింటిచిడిచిన నెల్లూరీయుడు శ్రీ ఎస్. దశరథరామమూర్తి ఆ పథకంలో నెంబర్ వియ్యారు: కైంకర్యాల ద్వారా ఖరీదై ఐదువేలరూపాయలు బహుమతి కిచ్చింది: ఆ యవసరుడాన్ని షరామామూలు అన్నట్లు దుర్వినియోగపరచకుండా వినకారుడు వెచ్చించుకొవగోరారు ప్రతిపైసా ఖర్చుపెట్టి ఇంకా రైతు ఆధునికపరివం దంయివారిపీఠిలో పాపులేరని, కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీ టి.దాన్కర పై యేమే 12తేది ప్రారంభోత్సవం సందర్భంగా జరిపి.దారు.

గ్రామోదయ పథకంక్రింద సహాయం పొందే ప్రతి యువకుడూ ఈ దశరథ రామమూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి: కేంద్రం ఇస్తున్న చేయూతనందుకొని పైకి రావాలి.

బజారు ధరలు

మొలగొలకుంద	(పుట్టి)	1300-00
బి. ఆర్. 20	..	1250-00
మహాతి	..	1600-00

జనోవాణి

(8 వ పేజీ కొరవ)

ఉద్యానవనాలు ఉండడం ద్వారా అవనరం, ఆరోగ్యదాయకం కూడా. కొన్నాళ్ళ క్రితం కొన్ని దశాబ్దాల్లో రంగనాయకుపేటప్రాంతంలో ఒకపెద్ద పార్కు కట్టించి 'రిక్రియేషన్' అని పేరు పెట్టారు, కానీ అది ఎవరికీ ఉపయోగపడడంలేదు, సాయంత్రం పూట పానులు తిరుగుతున్నాయని అక్కడికెవరూ వెళ్లడంలేదు. పెన్నానదికి దగ్గరగా ఉండడంతో, స్త్రీలుగాని పిల్లలుగాని అక్కడికి వెళ్ళడానికి భయపడ్తున్నారు. నిరుపయోగంగా వొదిలెయ్యడానికి ఆ పార్కును ఎందుకు కట్టించినట్లు? మరే ప్రజోపయోగకరమైన కార్యక్రమంయినా ఆ జాయిని శ్రమనీ వినియోగించి మోదొచ్చు కదా: నెల్లూరు -హెచ్. ఎన్: రమణ

మేము - మీరు

(3 వ పేజీ కొరవ)

త్తమ్ షా అంటుందేవాడట. "...That this generation was the prodigal son of the mother earth squwandering the resources that had taken millions of years to create" అని.

-గూడూరీయుడు

ప్రకటన

నా కూతురు అయిన షేక్ భాదర్ వలి S/o. M D. హుసేనమ్మ, అతని అక్కగారైన కరీమున్నీసా బీ వారి వ్యవస్థుతైన తల్లిదండ్రుల ద్వారా క్రింద చూపబడిన ఆస్తులు సంక్రమించి ఉన్నవి. ప్రస్తుతం వరకు కరీమున్నీసా వ్యవహారాలో ఉండి మరి ప్రమించి నెల్లూరులో ఉంటున్నది. కావున యావన్మందికి తెలియజేయునదేమనగా నా కూతురు అక్కగారైన కరీమున్నీసాకో క్రింద చూపబడిన ఆస్తులలోనుంది ఎవరైనను నా కూతురుకు తెలియకుండా కొనుటగాని, అమ్మడంగాని, తీసుకొనుటగాని, మరి యే ఇతర లావాదేవీలు జరిపినను దానివలనకర్గు చెల్లుబాటుకాదు మరి ఇతర కష్టనష్టములకు నా కూతురు బాధ్యురాలు కాదు.

1) నెల్లూరు టౌన్ ఆరం సర్వేనెంబరు చిట్టి చిట్టిలో వెల్లూ నెం. 551లో 2 యి. మగాణి భూమి

2) దుటుపూరు ముంగ రెండు వేలో వెల్లూ నెం. 10లో 8 యి. మాగాణి భూమి

3) గూడూరుపల్లి కరాకాల్ పట్టా నెం. 412, 2428లో 6 యి. మాగాణి

4) నెల్లూరు కంటర్మెంట్ దగ్గర పీటిలో రోడు నెం. 22/41 ఇల్లు

5) అల్లూరుపేట వద్దమిషను ఎదురుగా 50 అం. ఖాళీస్థలం

6) మూలూరుపేట ఎదిమెండరీ స్కూలు ప్రక్కన ఉన్న 50 అం. ఖాళీస్థలం

7) నెల్లూరు టౌన్ చంటిపాళెంలో 10 అం. ఖాళీస్థలం.

పై ఆస్తులనిండిరీ నా కూతురుకు మేజరు చేసే హక్కు ఉన్నది.

S. M. రసీ
అడ్వకేటు, నెల్లూరు.

చెల్లనేరవు

నెల్లూరు జిల్లా గూడూరుతాలూకా, గూడూరు టవున్ తూర్పువీధిలో కాపుర ముంటున్న తూపిలి రమణారెడ్డి అనునేను ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయుదమేమనగా-

మాతల్లిగారైన తూపిలి క్రిష్ణమ్మ 78 స.॥ ల వయసులోగి కొంతకాలముగా మతిస్థిమితము లేకుండా యున్నది.

తూపు వీధిలో మా తల్లిపేరిటవున్న సుమారు 10 అంకణముల ఖాళీస్థలము ఎవరోదుర్బోధలచే అన్యాక్రాంతము చేయ తలిచినట్లునాకు తెలిసినది నాపెండ్లి వందర్భముగా నా భార్య కు సంక్రమించిన బంగారునగలను అమ్మి కొనుగోలు చేసి మాతల్లిపేరట రిజిస్టరు చేయించినాను, ఎవరైనపై ఆస్తినికొన్నను, మరేవిధమైన వ్యవహారము చేసినను నేనుతీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకుబాధ్యులగుదురని తెలియజేయుచున్నాము.

టి. వి. రమణారెడ్డి

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయునేమనగా, నెల్లూరు రాయాకాలనిలో గ్రామ కాపురస్తురాలు, వెంకటసుబ్బయ్య భార్య నుంచి వెంకటమ్మ, సదరు గ్రామ సర్వే నెం 458/2 458 2లో తనకు హక్కుగల పొలమును, మా కతీదారులైన 1) చలిపోయిన వీరయ్యగారికి రు 2.00 ల రూ॥ 1800/- దబ్బుమ్మా 2)తుపాకుల ఆంకయ్యగారికి రు 1.00, రూ 6500- దబ్బుమ్మా తే 7.5.85 ది గ్రామపెద్దల ద్వారాతమ్మి పొలము స్వాధీనముచేసియున్నది. విక్రయధనము కొరవడినికొని విక్రయము చేయుటకు కాలయాపన చేయుచున్నందున మాకతీదారులవ్యవహారము చేయుచున్నాము. సదరు పొలమును వివిధమైన అన్యాక్రాంతములు చేసిన అవిచెల్లనేరవు. వీరయ్య వర్యులు మాకతీదారులను బర్తరఫుచేసి తెలియజేయుమైనది.

కె. వి. రమణయ్య
అడ్వకేటు, నెల్లూరు

చిరాన్ రైతు చందా

గతపక్షం చందా	40-0
ఆనెలలకు ..	20-00

పేరెన్నిక ప్రసిద్ధమైన
Exide బ్యాటరీలు
గుప్తా ఏజన్సీస్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
PHONES:
3421, 4553, 4060
నేలపై పరచే 'లినోలియం'
గోడలకు వాల్ పేపర్లు
ఫర్నిషింగ్ క్లాత్స్
రెక్సిన్ రోల్స్
బెరక్సు కాపీ కు

ప్రకటన

కోవూరు తాలూకా పడిగే గ్రామమందు సర్వే. నెం. 28, పట్టా నెం. 669 సర్వే. నెం. 30 లోని యం 2. 70 సెంట్లలో యం 1. 60 సెంట్లుకు నే గుమ్మడి రమణయ్య భార్య అయిన వృధ్ధమ్మ. గుమ్మడి వెంకయ్య భార్య అయిన శేషమ్మగారల వారు అనగా కావలి తాలూకా గొల్లపాలెం కాపురస్తుడు కొత్తపల్లి రాధాకృష్ణయ్య భార్య అయిన సునందమ్మకు అమ్మినారు. దీనిపై ఎవరికైనా ఏమైనా అభ్యంతరం వున్న ఈ ప్రకటన వెలువడిన అనంతరం 15 రోజులలోగా తెలుపుకోవలయును.

కొత్తపల్లి సునందమ్మ

పెనుబర్తి గ్రామ పంచాయతి


టెండరు ప్రకటన

1984-85 సంవత్సరమునకు పెనుబర్తి గ్రామ పంచాయితీకి ఈ క్రింద వివరింపబడిన వాటిని వేలము వేయబడును. తేదీ 23.4.84న మధ్యాహ్నం 3 గంటలకు పెనుబర్తి గ్రామపంచాయితీ ఆఫీసు వద్ద వేలము జరుగును. సీల్డు టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 4 గంటల లోపల గ్రామ పెనుబర్తి పంచాయితీ కార్యాలయములో తెలియజేయవలెను.

1) పంచాయతీకి చెందిన దేవదాసు 4" ట్యూబుల, 40 అ. పైపులు; ఫ్లాటెన్లు మరియు 40 అ. ప్యూర్ రైస్ బావులు:
చెల్లించవలసిన డిపాజిట్లు 50.00

2) మంచినీటి వసతి పథకమునకు సంబంధించిన మోటార్లకు స్పేర్స్ సప్లై
చెల్లించవలసిన డిపాజిట్లు 50.00

గాలి వెంకురెడ్డి సర్పంచ్





అనుభవమైన
పనితనముతో
ఆధునిక పద్ధతులలో
రబ్బరు స్టాంపులు
రిపోర్టింగ్ రేట్లు సకాలములో
తయారుచేసి యివ్వగలదు
అరుణ రబ్బరుస్టాంప్ వర్క్స్
ట్రంకురోడ్, నెల్లూరు-524 001

కావలి సీ. ముం. కోర్టులో
OS 15/80

షేక్. వెంకటసుబ్బయ్య వారి
మొక్కలూరు శ్రీదేవమ్మ ప్రభృతి

Sale Notification by Receiver

కావలి తాలూకా మాలకొండ గ్రామంలో కాపురమున్న కీ.శే. చెన్నారెడ్డి ఆదినారాయణరెడ్డిగారికి కాగల ఈ క్రింది షెడ్యూలు భూములు కావలి సివిల్ కోర్టు ఆవరణములో తేదీ24.4.84 న కోర్టువారి ఉత్తరువుల ప్రకారము మధ్యాహ్నం 3 గంటల నుండి గం.లో బహిరంగ వేలము వేయబడును. పాటదారులు పాట ముగిసిన వెంటనే 1/4వంతు చెల్లించి కొరవ మొత్తం 15 రోజులలో చెల్లించవలెను. అట్లు చెల్లించనిచో వేలం రద్దు చేసి 1/4వంతు డిపాజిట్ మొత్తం forfeit చేయబడి తిరిగా వేలం వేయబడును. తిరిగా వేలం జరుప బడినచో నష్టము గా పాటలో తగ్గిన మొత్తం మొదటిసారి పాడిన వారివద్ద వసూలు చేయబడును. ఆస్తి అంతా ఒకే లాటుగా వేలము జరుపబడును.

ఐటమ్1 నెల్లూరుజిల్లా కావలి తాలూకా మాలకొండ గ్రామంలో మాగాణి భూమి పట్టా నెం. 814

స. నెం	ఎ. సెం.
274/2A.	0.08
275/2	0.03
262,2	
2(2)	0.07
809	5.24
810,1	1.65
	7.07

గవర్నమెంటు పాట రు. 80,000లు ఈ సెంటు పట్టాభూమిలో దక్షిణం వైపు యున్న 800 అంకణాల పొడవు 40 అంకణాల వెడల్పుయున్న Common దారి హక్కుతో వేలం జరుపబడును. వడ్లపాలెం వారి పొలాలకు కూడా మామూలు పారకం హక్కులతో వేలం జరుపబడును.

ఐటమ్2 అదే గ్రామం మెట్టపట్టా భూమి.

పట్టా	స. నెం	ఎ. సెం
814	512/1A.	2.20
	516/2B	0.11
	607/1B	6.86
	612	2.56
	617/1A	0.54
170	582/2లో 43 సెం లో	0.12
186	482	2.74
	869	1.'8
	870	2.18
		18 28

గవర్నమెంటు పాట రు. 18,000.00

N. B.: Sales subject to confirmation of sales by the court.

తక్కెం శ్రీనివాసమూర్తి
అడ్వకేటు-రిసీవరు

శివారెడ్డి పద్యాలు

హైదరాబాదులో రక్తాక్షి

రాకరాక రాము రక్తాక్షి వచ్చెనై
హైదరాబాదుకొచ్చె అందరి ముఖ్య
మంత్రి గారు గబ్బిట్టి మర్యాదనెరపారు
కంటిగాడు చేసె తాండవంబు।

వానరాకముంది పాటలు,
వీణాచేర్లు వింత వింతకవితల్
శేటిటిండు చేరే
వీమా కవ్వర్ల కవిని విన్నారులు।

కూలిక గుర్తక, చే కి
పొటీచ్చారు కవులు పార్టాజాలారు!
నేటి యుగానికి యంతకు
మాటవరాలైన ముద్దె నోరుబక్కలా।

(లియజాలనవచ్చి కవులంకాహ్వానాలు
అందితె ఎవ్వరికి) అతకొలని
వగులెత్తుతారు, పట్టపగ్గాలు లేక
వింత, కవులుందు ఎగసిగి।

కవులేగాడు యంకెందరో
కవయిత్రులు ముందుకొచ్చి కలబడ్డారు.
నవరసముల అడివానది,
యిది దేశకి వనికిరాత్రి యీకాలంలో।

పకల రాజనీతి శాస్త్రాలు వేదాలు
వల్లెవెయ్యవచ్చు వచ్చిరతలో
లేదు దీనవచ్చె అనాయమింకేని
నమ్మకంల దీన్లో నాయకులకు।

ఎన్నియుగాదులు యివ్వటి
కెన్నివసంతాలగరిచె ఎన్నటి లాగే
పున్నది సేదరు లేదుగిట
వున్నది యివుడిపులె కష్టనోపికలట్లూ।

ఏమిగూత కవిని ఎన్నాన్నా ప్రామ్తిక
తమ్ముగూర్పి వీక్కించుకుంట,
ఎన్నికలు। యీడితెలుగ్గ అహ్వాన
మందబెయుం కాము ముందుకెన్నం।

నీలం సంజీవరెడ్డి

సాగరంపిడాటు పక్కాతమోనరించి
అంటోయింటా యిద్దరు అంటరి ముఖ్య
మంత్రి విన్న గొప్పకుర్చీలు బెకారవన్నం.
వ.శ్రీరెడ్డి అన్మపాల్షకయ్య।।

ఎవరు కాంగ్రెసోదా తువ్వండుకానోలా
విహితుడెవరా యింకతహితుడెవరా
పిలెగాకుతేక వారుగూడాలేరు
ఏతికొచ్చునాక ఎల్లరొకసి।

మా ఇంట్లో ఉగాది

మటల కాల రేని మంచాక కారోడు
అల వదుచరోపి, అకలెత్తె
కవిని వాక్కు పెద్దగాను ముజ్జి కట్టాగి
వంటమున్న అట్లె ఎండుకున్న।

కద్యాకాపది, మిమమూల
వచ్చది. అదె తంతతక్కువతకపూన్నాలా
వచ్చేదానికి ముందుగ
వచ్చెనులగనాల్లా మనవినయమునకవి।

కరిచివట్టినోరి

కరచివట్టినోరి కటిబెళ్ళి వదిలాక
కాంగిరేసుపార్టి కొవ్వుట్ల
ప్రతిని తప్పుకుకు. పార్టీకి తంకంపు
వారు చిన్నతనము వలగురెకుట।

స్వర్ణ ఘట్టం

(2 వ పేజీ కొనవ)

సామర్థ్యాల ప్రపంచానికి వెల్లడయ్యాయి. అప్పటినుంచి భారతదేశం ఇప్పటికి ఏడు ఉపగ్రహాలను ప్రయోగించింది. భూపర్వే ఉపగ్రహాలైన ఆ ఎల్. భాస్కర-1 భాస్కర-2లను విజయవంతంగా ప్రయోగించడంతో భారతీయ అం.రిక్ష ప్రయోగాలలో మరొదశ ప్రారంభమైంది. ఆ తర్వాత రెండు రోహిణి ఉపగ్రహాల భారతీయ రాకెట్లద్వారానే ప్రయోగించబడ్డం అందరికి తెల్సిందే. ఆ తర్వాత ప్రయోగింపబడ్డ ఎస్ ఎల్ వి-3. ఇన్ శాట్ 1A ప్రయోగాలు వివంమైనా వాతావరణ ప్రభావాన్ని పంటపొలాల సారాన్ని, క్రొత్త నీటివనరుల్ని పరిశీలించడంలోనూ గమనికరణాంవికరణాన్ని అధ్యయనం చెయ్యడంలోనూ ఇన్ శాట్-1B పునవిజయాన్నే సాధించింది.

ఇప్పుడు రష్యా సహకారంతో చారిత్రాత్మక రోదసి యానంలోకి అడుగు పెట్టాము. 1981 భారత లో సోవియట్ సంయుక్త అం.తరిక్షయాన ప్రయోగం గురించి మన ప్రభుత్వం ఒక నిశ్చయానికి వచ్చాక దీనికోసం 200 మంది అభ్యర్థులలో 10 మందిని పరీక్షకి తీసుకున్నారు. ఆ తర్వాత జరిగిన పరీక్షలలో 20 మందిని వడిలేశారు. అంతరిక్ష యానంలో ఎదురయ్యే అత్యంత క్లిష్ట పరిస్థితుల్ని ఎదుర్కొంగలరనుకున్న ఐదుమంది అభ్యర్థుల్ని ఎంపికచేశారు. 1982లో వీరిలో నలుగురు శిక్షణకోసం రష్యాకి పంపబడ్డారు. అంతరిక్షయానానికి కావల్సిన అతి కఠినమైన శిక్షణ పిమ్మట వీరిలో ఇద్దరు; వారి తిరిగి వీరిలో నివరికి రాకేష్ శర్మ (35) రవీష్ మల్హోత్ర(40)లు మాత్రం ఎంపిక చెయ్యబడ్డారు. వాళ్ళలో రాకేష్ శర్మ యూరిమాలిషేవ్, గెన్నాడి స్ట్రెకాలోవ్ మొదటి జట్టు; రవీష్ మల్హోత్ర, అంటోలి బెరిజోవ్, జార్జి గ్రెకోవ్ రెండవజట్టు.

ఈ అంతరిక్షయాన శిక్షణ రెండు దశలుగా విభజింపబడింది. పారాశూట్ శిక్షణ, ప్రత్యేకశిక్షణ, ఆరోగ్యం, వాగోళిక శలాంతు గియరం, అంతరిక్షయానానికి, అంతరిక్ష ఇంజనీరింగ్ కు సంబంధించిన ప్రాథమికసూత్రాల అధ్యయనం; జెట్ విమానాల నడపడం; అంతరిక్ష నౌకాయాన పద్ధతుల అభ్యసించడం; వ్యోమగాముల భారరహిత పరిస్థితికి అలవాటుకావడం, అంతరిక్ష వైద్య శాస్త్రం, ఆ సమయాన శరీరకజ - సమన్వయీకరణ, శరీర వ్యాయామాలు అభ్యసిస్తారు. ప్రత్యేక శిక్షణలో రోదసీ యాన కార్యక్రమాలు, అంతరిక్షనౌకలో చెయ్యవలసిన విభిన్నప్రయోగాలు. అంతరిక్ష నౌకను నడపటం, దాని యంత్రపరికరాల సూక్ష్మపరిశీలన అధ్యయనం చేయటం ఉంటుంది.

ఈ అంతరిక్ష ప్రయోగాలలో వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలకు ఉపయోగపడే అంశాల నెన్నిటినో పరిశీలిస్తారు. ఉపనదాలపుట్టుక, పరిణామక్రమమైన హిమాలయపర్వత ప్రాంతాలను కప్పిన మంచుపొరలను అంతువల్ల ఉత్పన్నమయ్యే పనుల నీటిపారుదల వనరులను, వాతావరణాన్ని, సంబంధాలను, ఎడారిప్రాంతాలను, సముద్రతీర ఖలాలను పరిశీలించడం మహాసముద్రాలను అధ్యయనం చెయ్యడం ఆయా విషయాలలో ఈ ప్రయోగాల ప్రాముఖ్యత అంతవరకు వెలకట్టలేరు.

సోయజ్ టి 11 యాత్రికులు భారతదేశ భూభాగాన్నంతటినీ ఉత్తరాన హిమాలయ పర్వతాలు, హిందూమహాసముద్ర ప్రాంతం, బర్మా పాకిస్తాన్ దేశాల అంతరిక్షం నుంచి ఫోటోలు తీస్తారు. అంతరిక్షంలోకి యాత్రికుల ప్రవేశించేటప్పుడు కలిగే శరీర ఒత్తిడి, రక్తపోటు, గుండె దడ ముఖ్యమైన అంశాలు, మార్పులకూ గురవుతుంటారు. వాటిని ఆరికట్టడంలో భారతీయ యోగ సాధన ఎంతవరకు పనికి వస్తుందో రాకేష్ శర్మ ప్రయోగాలు చెయ్యబోతున్నారు.

ఈ అంతరిక్ష యాత్రికులను తీసుకు వెడుతున్న సోయజ్ టి-11 1982 ఏప్రిల్ 19న ప్రయోగింపబడ్డ మరో రష్యన్ అంతరిక్షనౌక సాల్యుట్-7తో మొన్న 5 తేదిన అనుసంధింపబడింది. అంతరిక్షనౌకలు అత్యంత శక్తివంతమైన ఎమ్.కె.ఎఫ్.6 ఎమ్.బి.ఎమ్. కెమెరాని అమర్చారు. సాధారణంగా అంతరిక్ష పరిశోధకులు రెండుసంవత్సర కాలాల్లో తీసే ఫోటోల్ని ఇది ఐదునిమిషాల్లో తీస్తుంది. తుపాన్లు వరద ప్రమాదాల్ని ముందుగా ఊహించడానికి, చమురు, గ్యాస్ వనరుల్ని కనిపెట్టడానికి ఇది విశేషంగా ఉపకరిస్తుంది. ఇట్లాంటి కెమెరాతోనే సోవియట్ రష్యా ఈ మధ్యనే కాస్పియన్ సముద్ర ప్రాంతంలో 2,50,000చ.కి.మీ. పెట్రోలియం వనరుల్ని కనిపెట్టగలిగింది.

సాల్యుట్-7వైజ్ఞానికంగానికి సంబంధించిన ప్రయోగాలెన్నింటినో ఇప్పటికే పూర్తిచేసింది. ముఖ్యంగా గుండెజబ్బులకు, అంటువ్యాధులకు సంబంధించిన ప్రయోగాలెన్నింటినో విజయవంతంగా చేసింది. వీటి ఫలితాలు ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఖండవాసులకి ఎంతగానో ఉపకరిస్తాయి.

ఎనిమిదిరోజుల అంతరిక్ష యాత్ర పూర్తిచేసుకొని రష్యా చేరుకొనే రాకేష్ శర్మ మే 5 న స్వదేశం తిరిగివస్తారు. భారతదేశం అతనికి నిండుగుండెతో స్వాగతం చెప్పబోతుంది.

పంచాంగం

ముహూర్తములు

ఏప్రిల్ 14, 15, 18, 20, 22, 26, తేదులలో వివాహములు మరియు గృహప్రవేశ శుభ కార్యములు చేయవచ్చును.

అశ్వని కార్తె

27-4-84 వ తేది ఉదయం 6-43 గంటలవరకు అశ్వనికార్తె వుంటుంది.

ఏప్రెల్ తిధులు

14 శని చతుర్దశి తె. 3-14 గం. వ.
15 ఆది పూర్ణిమ రా. 12-50 గం. వ.
16 సోమ బహుళ పాడ్యమి
రా. 10-57 గం. వ.
17 మంగళ విదియ రా. 9-08 గం. వ.
18 బుధ తదియ రా. 7-53 గం. వ.
19 గురు చవితి రా. 7-00 గం. వ.
20 శుక్ర పంచమి సా. 6.34 గం. వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

జమీన్ రైతు చందా
సంవత్సరం చందా 40.00
ఆరునెలలకు 20.00

వార్తలు

అమోమయోపాఖ్యానం

మద్రాసు కళాసాగర్ ఆధ్వర్యంలో విశాఖపట్నం నాట్యరాధికావారు 'అమోమయోపాఖ్యానం' కదనకుతూహలంగా ప్రదర్శించారు. ఆ నాటకాన్ని రూపొందించిన యు.విశ్వేశ్వరరావే నాటకకర్త అంగీకరిస్తే, దాన్ని సినిమాగా తీస్తామన్నారు.

మంచినాటకాల ఇతివృత్తాన్ని సినిమాగా మలచుకోవడం మంచిదే. ఐతే నాటకాన్ని నాటకంగానే తెరకెక్కిస్తే, అది సినిమా అనిపించుకోదు. లోగడ ఇట్లాంటివి దారితప్పినాయి.

"రామరాజ్యం..."లో రెండురూపాయల బియ్యం!

వారాల ప్రకారం నిర్మిస్తున్న 'రామరాజ్యం వచ్చిందిరో' ఒకవ్యాపారి వున్నాడు. ఎదుపేరగా జీవితం ప్రారంభించి, బ్లాక్ మార్కెట్ ద్వారా లక్షలు సంపాదించినవాడతడు. ప్రభుత్వం పేదలకద్దేశించిన "రెండురూపాయల బియ్యం" అతను దేశక్కించుకొని, మార్కెట్లోనికి అమ్మి డబ్బు తీస్తాడు అట్లాగే ఒక పార్టీనంతులున్నారు. అతను మ్యాటాన్ని విరిగించి యువ్వార్చిన పాలపాని కాలేవి. గ్రాంట్లు స్వాహాచేసి పొట్టనింపుకొంటుంటాడు.

ఇట్లాంటి సమకాలీన సామాజిక పరిస్థితులెన్నో ప్రతిబింబిస్తాయి 'రామరాజ్యం వచ్చిందిరో'. రామరాజ్యం వచ్చింది అంటే మాటల్లోనేనా, చేతల్లోనా. అనే ప్రశ్నకు ఈచిత్రం సమాధానం ఇస్తుంది. రేలంగి నరసింహరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో చంద్రమోహన్, సూతన్నప్రసాద్, రాళ్ళపల్లి మాధ. ప్రభ. కాంతారావు.ఠ-ఇమూర్తి వంటి వేద తారతారలున్నారు. సంగీతం రాజేశ్వరరావు. మే లో విడుదలవుతుంది.

శ్రీశ్రీ సినిమా

వక్యతిరేదే దర్శకత్వంలో టాగూర్ మీద, ప్రఖ్యాత భారతనాట్య విదుషీమణి రాజవరస్వతమీద రెండుచిత్రాలు రూపొందించారు. అట్లనే ఇటీవలం ప్రముఖ శిల్పి: చిత్రకారుడు శ్రీ ఎ.బి. రెడ్డిమీద ఒక 12 ని॥ చిత్రాన్ని పూర్తిచేశారు. ప్రస్తుతం 'మాభూమి', 'రంగులకల' పేరిటి నరసింగరావు దర్శకత్వంలో బి.నరేంద్రనాథ్ శ్రీశ్రీ కవితంమీద చిత్రం నిర్మిస్తున్నారు; వి ద్యా ఇం తకటలా సాగిపోతుంది. శ్రీశ్రీ రాసిన కొన్ని గీతాల్ని హరీంద్రనాథ చటోపాధ్యాయచేత అనువదించేసి ప్రచురించే ప్రయత్నంలో కూడా వున్నారట నరసింగరావు.

కె. నారాయణ్ మృణ్మయ్యరారతి మీద నిర్మిస్తానన్న చిత్రం ఏమైందో!

హాస్యగద్ద

హిందీ కన్నడభాషల్లోకి అనువదించబడ్డ ప్రముఖ అభ్యుదయ నవలారచయిత శ్రీకాంత నవల "దేవుళ్ళారా మీపేర్లేమిటి" సినిమాగా రాబోతుంది, మాదాల రంగారావే నాయకుడుగా నటిస్తున్న ఈ చిత్రానికి కట్టా సుబ్బారావు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత, అద్భుత దీవకోట పాటలు. టి. చలపతిరావు సంగీతం సమకూరుస్తున్నారు.

మార్చండి మన చట్టాల్ని

ఇప్పటికే వివాదాస్పదచిత్రంగా తయారైన 'ఈదమవ్వేం మాకొద్దు' దర్శకుడు వేజెళ్ళ సత్యనారాయణ దర్శకత్వంలో టి. వి. యస్. రాజు నిర్మిస్తున్న చిత్రం ఇది. చంద్రమోహన్, రంగనాథ్, గొల్లపూడి, సాక్షిరంగారావు, శారద, రమాప్రభ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు నెల్లూరి, సంగీతం చక్రవర్తి.

'దర్శక కేసరు'లేమైపోయారు?

దిగ్గంతులనుకొన్న దర్శక కేసరులు దర్శకరేఖలను అతిక్రమిస్తే కుంగిపోతున్నారు. "ఇది దాసరియుగం" అనిపించుకొన్నవుడు,ఇటీవలం జగన్, యుద్ధం చిత్రాలు ఘోరంగా దెబ్బతినడంతో దాసరి ప్రభకు వెలుగు తగ్గినట్లయింది. ఐతే ఆయనకు హిందీ చిత్రరంగంలో గిరాకీ ఎక్కింది; ఆయన దృష్టికూడా ఇప్పుడు ఎక్కువగా బొంబాయిమీద వుంది. అదీ పూర్తియినతర్వాత, ఆయన 'ఉదయం' పత్రికమీద దృష్టి లగ్నంచేయవచ్చునని; ఒకవేళ దర్శకుడుగా ఆయనకు గిరాకీతగ్గినా పారిశ్రామికుడుగా, చిత్రరంగంలో ఆయన స్థానం శాశ్వతమేనని అనుకోవచ్చు. ఐతే దర్శకుడుగా దాసరి భవిష్యత్తు ఏమిటన్నది ఇప్పుడెదురవుతున్న ప్రశ్న. యుద్ధం, జగన్ చిత్రాలను ఆయన చాలా ఎక్కువగా ఆశించారు, నిజానికి అవి పెద్దగా 'హిట్' అవుతాయని పరిశ్రమలో చాలా మంది ఊహించారు, కాని అవి అనుకోనంత ఘోరంగా పరాజయం చెందాయి. వరసగా రెండు పెద్దచిత్రాలు ఇట్లా 'ఫ్లాప్' కావడం ఏ దర్శకుడికైనా దాపుదెబ్బ; ఐతే దాసరికాబట్టి ఈదెబ్బకు నిలదొక్కుకోగల్గాడు. దర్శకుడుగా ఆయనొక ఇమేజ్ సృష్టించుకొన్నారు గనుక, ఆ ఇమేజ్ వట్టి మిరేజ్ (ఎండమావి) అని ఇంకా నిరూపణ కాలేదుగనుక. నిలదొక్కుకోగల్గుతున్నారు.

దాసరి చిత్రాలన్నిట్నీ ఒకసారి సింహావలోకనంచేస్తే, వాటిలో పరాజయమైనవే ఎక్కువగా కనబడ్తాయి. ఏవో కొన్నిచిత్రాలు అనుకోకుండా హిట్ అయి శతదినోత్సవాలు జరుపుకో, దంతో ఆయనకు పరిశ్రమ, ప్రేక్షకుల బ్రహ్మరథం పట్టారుగానీ. ఆయనతీసినచిత్రాలు, వాటిలో విజయవంతమైనవాటి సంఖ్య చూస్తే, అపజయాల్ని నష్టపోయిన నిర్మాతలే ఎక్కువమంది; కొంతమందిఅయితే నెత్తిన కొంగువేసుకొని పోయారుకూడా; ఐనా దాసరి పేరుమాత్రం ఇంతకాలం మర్రిపోయింది. ఇప్పుడు ఆ కాలం వెళ్లిపోయినట్టే కనబడ్తుంది.

దాసరితోపాటు పేరులోకొచ్చిన దర్శకుడు రాఘవేంద్రరావుకూడా ఇటీవల బాగా వెనకబడిపోయాడు, అతివిరామురు హిట్‌కావడంతో దర్శకుడుగాఒక ప్రత్యేక స్థానం సంపాదించుకొన్న రాఘవేంద్రరావు కొన్ని విజయవంతమైన చిత్రాలు అందించాడు, వేటగాడు, దేవత, ఊరికి మొనగాడు, ఇటీవల ఇద్దరదొంగలు; ఐతే ఇవన్నీ వ్యాపారరీత్యా విజయవంతమైన చిత్రాలేకానీ, కళాత్మక విలువలను దృష్టిలో పెట్టుకుంటే పరమ చెత్త చిత్రాలు. ఇటీవలం వచ్చిన 'ఇద్దరు దొంగలు' చూస్తే, ఈ చిత్రానికి దర్శకుడసలేవారున్నాడా, ఉంటే అతనికి సినిమా మీద కనీసమైన అవగాహన ఉందా అని సందేహం కలుగుతుంది, ఐనా ఆ చిత్రం ఏకవంతంగానే నడిచింది. కాని ఆదవి సింహాలు వగైరా చిత్రాలు ఘోరంగా దెబ్బతిన్నాయి, రాఘవేంద్రరావుచిత్రాల్లో ఏది హిట్ అవుతుందో, ఏది దెబ్బతింటుందో ఊహించలేని పరిస్థితి ఏర్పడింది.

దాసరి తర్వాత ఆయన శిష్యుడు కోడి రామకృష్ణ అనుకున్న వారమవుతారని

—కొరవ 11 పేజీలో



ఉతుకులో ఎంతో జాగ్రత్త...
అది సన్‌లైట్ సున్నితమైన తీరు.



మన్నలేని పరిశుభ్రమైన ఉతుకుకోసం మీ బట్టల్ని జాగ్రత్తగా
ఆ పని శుద్ధమైన సన్‌లైట్‌కు అప్పగించండి. శుద్ధమైన సన్‌లైట్
తన సున్నితమైన తీరుతో మీ బట్టల్ని శ్రద్ధగా ఉతుకుతుంది.
మీ చేతులకు ఏ విధంగానూ హాని కల్గించదు కూడా.
మీ తెల్ల బట్టలూ, రంగు బట్టలూ, ముదింత కాంతివంతంగా,
మీరు గర్వించేలా తయారౌతాయి—సన్‌లైట్‌తో.
ఇక ముందు శుద్ధమైన సబ్బే వాడండి.
మీ బట్టల పట్ల సున్నితంగా ఉండండి.

బట్టలెంతో సురక్షితం, అది సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం.

కోవూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టులో
O. P. No. [illegible]

[illegible]

—M. [illegible]రెడ్డి.
—K [illegible]రెడ్డి.
పిటీషనరుతరపు అడ్వకేట్లు, కోవూరు

In the Court of the Subordinate Judge, Kavali
I. A. No. 8/82
O. S. No 60/81
(C. M. A. No. 17/82 of the File of the District Judge Nellore.)

1) [illegible]రెడ్డి, [illegible]రెడ్డి (లేటు) [illegible] —పిటీషనర్లు (వాదులు)

Vs

[illegible]రెడ్డి [illegible] ప్రతివాది

వేలం ప్రకటన

[illegible] నెల్లూరుజిల్లా ఉదయగిరి తాలూకా కృష్ణారెడ్డి పల్లిగ్రామము[illegible] కోర్టువారి ఆదేశము ప్రకారము 1. వంశ [illegible] కృష్ణారెడ్డిపల్లి గ్రామ [illegible] 30.4.84 వ తేదిన [illegible] పైభూమికి [illegible] పాట రూ 6 000/- [illegible]

...షెడ్యూలు....

నెల్లూరుడిస్ట్రిక్టు ఉదయగిరి తాలూకా, [illegible] కృష్ణారెడ్డి [illegible] గ్రామములో [illegible] భూమిం.

నెం.	సర్వే నెం.	విస్తీర్ణము
1)	67/2	00.-26
2)	67/3	00.-24
3)	67/5	00.-45
4)	214	00.-30
5)	215/1	2.-07
6)	221/1-B	00-31
7)	242/3	10-05
8)	255	2-25
9)	311	3-62
10)	312	8.32
11)	576	6 76
12)	577	13.66
13)	578	4-21
14)	579	4-14
15)	580	6-64
	మొత్తం	52-21

[illegible] 1/6 భాగము [illegible] 211 [illegible] 00-05 సెంట్లు

T. C. SUBBARAO
Advocate/Receiver
Nellore-2

జిల్లావార్తలు

(5 వ పేజీ కొరవ)

[illegible] గ్రామాలలో కూడా [illegible] అయిపోయింది [illegible]

° ° °

[illegible] 4 వేల [illegible]

° ° °

[illegible]

° ° °

[illegible]

పదేళ్ళ తర్వాత కావలి హైస్కూలు వార్షికోత్సవం

[illegible]

[illegible] రాజకీయ [illegible] అనుగ్రహం [illegible]

బెంకాయలచెట్లపాళెంలో కాకినాడ నావలు

కావలితాలూకా సముద్రతీర ప్రాంతంలోని బెంకాయలచెట్లపాళెంలో క్రొత్తగా నిర్మాణమవుతున్న ఏడు కాకినాడనావలను 8 వ తేది [illegible] 30 [illegible] ప్రారంభించారు.

స్పెషల్ టీచర్లు

(5 వ పేజీ కొరవ)

[illegible]

అర్హమైన పెట్టరాశిరి వేరే వుంటుందా?

అసలు ఇంత గొడవ అక్కర్లేదు. ఏ జిల్లో సింగిల్ టీచరు స్కూలుంటే, అక్కడి పర్మంటే మరొక టీచర్ను నియమించుకోమనివుంటే ఇన్ని ఇబ్బందులు ఉండేవేకావు. ఆ జిల్లానో, లేకపోతే ప్రక్కవూళ్లలోనో వున్న ఏ విద్యావంతుల్నో నియమించుకొనివుండేవాళ్లు. జీతం తక్కువైనా ఇబ్బంది వుండేదికాదు.

సరే, జరిగిందేదో జరిగిపోయిందను కోండి. ఇప్పుడసలు ప్రశ్నలేమిటంటే, ఈ మూడునెలలజీతం ఇచ్చేది ఉందా లేదా? సెలవుల్లో ఉద్యోగం చెయ్యడం ఏమి న్యాయం? సెలవులతర్వాతైనా ఉద్యోగ లిస్తారనే నమ్మకం ఉందా? ఇవ్వకపోతే, అంతకన్నా అన్యాయం అక్రమం, మరొకటుండదు.

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

[illegible] ముఖ్యమంత్రి [illegible] కౌన్సిల్ రద్దు [illegible] కాంగ్రెస్(ఐ) [illegible] కౌన్సిల్‌లో ప్రతి పక్షం అంతా వాకౌట్‌చేస్తే కోరంలేక సభ వాయిదాపడే బాధకూడా తప్పుతుం దని, తె.దే పార్టీలో ఒకవర్గం ఆయనకు

సహాయిఇచ్చినందువల్ల ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. అయితే కౌన్సిల్‌స్థానాలకు తమపార్టీ పోటీ చేస్తే, కౌన్సిల్ రద్దుచేయాలని ఇన్నాళ్ళుగా ఎలుగెత్తి అరిచినందుకు, ప్రజలకు ఏం జవాబుచెప్పుకోవాలని ఆయన యోచిస్తున్నారు. అందువల్ల ప్రజలనుంచి వచ్చే విమర్శలను తప్పించుకొనేందుకు ఆయన ఏదో ఒక సాకును వెదుకుతున్నారు. రాజ్యాంగపరమైన [illegible] కౌన్సిల్ స్థానాలకు పోటీచేశామని ప్రజలకు చెప్పాలని ఆయన నిర్ణయించుకున్నారు. కాంగ్రెసేతర ప్రతిపక్షం సహకారంతో కౌన్సిల్‌రద్దుకు ప్రయత్నిన్ని చేపట్టడం కూడా ప్రతిపక్షంనుంచి వచ్చే విమర్శలను తట్టుకోడానికి ఆయన వేస్తున్న పథకంలో ఒకభాగం. ఇటీవల కాంగ్రెసేతర ప్రతిపక్షం నాయకులతో సమావేశమైనప్పుడు కౌన్సిల్ రద్దువిషయంలో ఐక్యమంచేవట్టు దానికి తమకు సహకరించాలని ముఖ్యమంత్రి అర్థించగా వారు అందుకు ఒప్పుకున్నారు. [illegible] ముఖ్యమంత్రి [illegible]

ఇదీ సంఘపురి

(4 వ పేజీ కొరవ)

[illegible] ఏ మహాపురుషుడో అవతరించాలి ఈ [illegible] రిక్షాలను సంస్కరించ డానికి; అంతదాకా మనం ఓపిక పట్టాల్సినట్టేవుంది. సరే, కానీండి ఏంచేస్తాం!

బిల్డింగు బాడుగకు ఇవ్వబడును

నెల్లూరు ఏ.సి.నగరు చివర మొజాయిక్ ఫ్యాక్టరీ ఉన్నవీధిలో రెండు బెడ్‌రూములు (విత్ అటాచ్డ్), ఇతర అవసరమైన గదులు, ఓవర్‌హెడ్ ట్యాంకు వసతి గలిగిన అధునాతనమైన బిల్డింగు యివ్వబడును. వివరములకు ఆదేసించు

భారత్ మొజాయిక్స్
ఫోన్ నెం 4418

సోలార్ కుక్కర్

సూర్యరశ్మితో ఒకేసారి నాలుగు రకములయిన వంటకములు, నాలుగు పాత్రలలో తయారు చేసుకొనవచ్చును. 2వేం రూపాయల రిబేటుతో రాయితా వారికి ఏజన్సీలు యివ్వబడును. సంప్రదించండి. నెల్లూరుజిల్లా అధికారము పొందిన ఏకైక సప్లయిదారులు

కోళ్లపూడి రామమోహనరావు
(అంబికా దర్బార్ బత్తి & P.B.M. టీ ఏజంటు)
18/1279, శంకర అగ్రహారం, సాయిబాబా మందిరం ఎదుట నెల్లూరు-1.

THE PAINTS FROM THE PAINT SPECIALISTS
GOODLASS NEROLAC PAINTS
DISTRIBUTORS
Sree Venkataramana Paints Stores
SANTHAPET PHONE 4415 NELLORE

రైతు పరిస్థితి

(4 వ పేజీ కొరవ)

విస్తారమైన విషయం ఏమిటంటే శబరి దామలో ని కేంద్రీకరించిన పత్తి కర్మాగారాలకు ప్రస్తుతం లక్ష్యం దారాంగా వ్యాపారస్తున్నారు, దళారులు ప్రవేశించి ఆహారమిస్తున్న స్వయం పోషకంగా వున్నారు. అందువల్ల రైతులకు ధాన్యానికి గాను మంచి ధాన్యానికి కూడా మార్కెట్ లేదు. పక్షపాతంగా గాను ధాన్యంధర పుట్టి ఒకాను రూ 1250 లు ఎక్కువలో ఎక్కువగా రూ 1300 లు. ఈ సంవత్సరం పి.ఐ. వి.లో రూ1100లు వున్నది రూ1250 కి తగ్గిపోయిందంటే నది రేఖ ద్వ పోగొట్టి నిల్లూరు వుండకుకోండి. ఈనాడున్న ధర గతసంవత్సరం కంటే తక్కువ లేదు కాని, వ్యవహారం ఖర్చులు పెరిగి, పంట నోట కొచ్చే సమయంలో అతివృష్టివల్ల కొంత ధాన్యం పనికిరాకుండా పోయిన ఈ సంవత్సరం ధర తక్కువైతే రైతు కోలుకోలేడు. ధాన్యం మార్కెట్ ఎంత మందంగా వుందంటే వెంకటగిరి, నాయుడుపేట వగైరాల నుండి ధాన్యం నెల్లూరుకు వస్తున్నాయట. ధాన్యం వ్యాపారస్తులో ఈ రెండు ప్రదేశాల అగ్రశ్రేణి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే, అటువంటి ప్రదేశాల నుండి ఏ మద్రాసుకో, ఇతర రాష్ట్రానికో కాకుండా నెల్లూరుకు వస్తున్నాయంటేనే పరిస్థితి ఎంత అధ్వాన్నంగా వుందేది తెలుసుకోవచ్చు. ఇంకొక ప్రతికూలవిషయం. ఈ తక్కువ ధరకు కూడా కొనేవారు లేరు; అప్పు ఇచ్చేవాళ్లు కొంటారట, ఇంత దుర్గతి పాలైపోయి వున్నాడు రైతు.

ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం చేయగలిగింది కూడా ఏమీలేదు. మద్దతుధర పుట్టి (8 1/2 క్వి.) రూ1168లు. మద్దతుధర పెంచమంటే కేంద్రం పెంచదు; కేంద్రం పెంచలేదు కాబట్టి రాష్ట్రం సహాయం ప్రకటిస్తుంది. అందువల్ల రైతు గతిరైతుదే పరిస్థితనే ఆధారపడకుండా, ఏ సంవత్సరం ఏ పంటకు ధరవుంటుందో దాన్ని సాగుచేసుకొనేట్లు చూడాలి. అది కాకుంటే మనకు వంటి ప్రక్కరాష్ట్రాలతో కొంత ఏర్పాటు ఏర్పడాలి. అందువల్ల రైతాంగం తీవ్రంగా ఆలోచించుకోవలసిన సమయం ఆసన్నమయిందని హెచ్చరిస్తున్నది.

ధాన్యంధర ఇట్లా అధ్వాన్నంగా వుంటే, సున్నం (2508, 1444, ఎకరాల్సి అనే 18.8.88) విత్తనం ధర ఆకాశాన్నంటివుంది; పండేదే గుండె పగులుతున్నది. ఎడగారుకు (పేటవిశైక) తక్కువ వ్యవధిలో పండే ఈ రకాల విత్తనం కావాలి, మొదటి గాను అడమకంటే ఎక్కువగా పండేది ఈ అడమలోనే, అటువంటిది విత్తనమే కరువైపోయింది. మొలగొలకు అడుగువేసి ఇప్పుడు కొద్దిపాటి విత్తనం వస్తున్నా ధర అందుబాటులో లేకుండా పోతున్నది. తూము (43 1/2 కిలోలు) రూ 100 లు మొదలు రూ 160 ల వరకువుంది. అంటే పుట్టి రూ 2000 లు మొదలు రూ 3000 ల వరకు పోతున్నదన్నమాట. విత్తనంగా వృద్ధి చేసిన ధాన్యమైతే ధర ఎక్కువైనా న్యాయమే; కాని అప్పటికప్పుడు కోసి మరిపిన వచ్చిధాన్యం. ఇంత ధరపెట్టి విత్తనం కొని, ఎక్కువ ఖర్చులతో సాగు చేసే రైతు ఏమి కాలో కాలో ఊహించండి. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే మనది ప్రధానమైన వ్యవసాయికాల వుంది, విత్తనోత్పత్తికాల ప్రత్యేకంగా వుంది. కాని చిత్తమేలేదు: రామన్న ప్రభుత్వంవల్ల రైతన్నకు జరుగుతున్న మేలు ఇదే!!

చిత్రజగత్

(9 పేజీ కొరవ)

అందరూ అనేవారు. తరంగిణి విజయవంతం కావడంతో ఆయనకు మంచి భవిష్యత్తు ఏర్పడింది. తర్వాత కొన్ని మంచి చిత్రాలు వచ్చాయి. ఐతే ఇటీవలి పోరాటం, మాయింటికథ వగైరాల హోరంగా దెబ్బతినడంతో రామకృష్ణ వెనకబడక తప్పలేదు.

అమర్య కట్టా సుబ్బారావుకూడా ఒక వెలుగువెలిగాడు. విద్యార్థులకు బాగా నచ్చింది. మరొక రెండుమూడు చిత్రాలు హిట్ అయ్యాయి. అంతే; ఐతే తర్వాత ఘరానాగంగులు వంటి చిత్రాలు దెబ్బతినడంతో ఆయన జోరు కూడా తగ్గింది.

ఇప్పుడు కోదండరామరెడ్డి పేరు మోగిపోతూంది. న్యాయంకావాలి బాగాలేదు; బాగా ఆడింది కూడా దాంతో ఆయనకు మంచిపేరు, గుర్తింపు వచ్చాయి. దావా మరదళ్ళు, ఖైదీ, శ్రీరంగనీతులు వగైరా చిత్రాలు ఆయనకు మంచిపేరుతెచ్చాయి. గూండా, సంధ్య దెబ్బతిన్నా. మొత్తం మీద మంచి దర్శకుడనేపేరు నిలబెట్టుకొన్నారు. ఇప్పుడు 'అనుబంధం' తమిళ చిత్రానికి అనువాదమే అయినా బాగా పోతూంది. కోదండరామరెడ్డి ఇదేవిధంగా స్థిమితంగా వుండగలిగితే చాలకాలంపాటు దర్శకుడుగా నిలబడగలరు.

ఇటీవల జంధ్యాల బాగా వస్తున్నారు. కొత్తరకం హాస్యంతో. పాత్రల్ని కారికేచర్సుగా సృష్టించి, అసహజమైనా, బాగా నవ్వించే కిటుకు జంధ్యాలకు తెలుసు. 'శ్రీవారికి ప్రేమలేఖ' చూడండి. అందులో అన్నీ కారికేచర్సే. ప్రతిపాత్రకో విపరీతప్రవృత్తి కల్గివుంది. కోపం వస్తే గోడకు తలకొట్టుకోవడం. గుమాస్తాకు గుండుగొరిగించడం విపరీత ప్రవృత్తేగదా! అట్లాగే కోపంవచ్చినప్పుడు నవ్వుతూ మాట్లాడడం, నవ్వాల్సిన సందర్భాల్లో కోపంగా మాట్లాడడంకూడా విపరీత ప్రవర్తనే. సైటిల్సులోనూ సినిమా కథ చెప్పడం. రకరకాలసంభాషణలతో భర్తను ఇబ్బందిపెట్టడం - ఇట్లా అన్నీ కార్టూన్ పాత్రలే ఆ చిత్రంలో! ఐనా చిత్రం చూస్తున్నంతసేపూ పగలబడి నవ్వుకొంటారు. నవ్వించడమే ఆచిత్రం ప్రత్యేకం. జంధ్యాల ఈ హాస్యంతో ఒక ప్రత్యేకబాణీ ఏర్పరచుకొని విజయవంతంగా ప్రయోగిస్తున్నారు. ఇప్పుడు 'ఆనందభైరవి'తో దర్శకుడుగా జంధ్యాల ప్రతిష్ఠ పెరిగింది.

మొత్తమ్మీద దర్శకులకు సంబంధించి ఇదొక సంధియుగంగాఉంది. ఈరోజు 'అక్కా' అనిపించుకొన్న దర్శకుడు రేపు 'అవ్వే' అయిపోతున్నారు. తమదైన ఒక ప్రత్యేకశైలి వుండనే పేరు తెచ్చుకొన్నవారు, సింగీతంశ్రీనివాసరావుకూడా ఒక చిత్రంతో విజయం సాధిస్తే, మరొక చిత్రంలో దెబ్బతింటున్నారు. ఆ మధ్య రేలంగి నరసింహారావు చక్కని సున్నితమైన హాస్యంతో మంచి చిత్రాలు నిర్మించారు. ఇప్పుడాయన అంతగా కనబడడం లేదు. ఏచిత్రం ఎందుకు విజయవంతమవుతుందో, ఏది ఎందుకు దెబ్బతింటుందో, ప్రేక్షకులు దేన్ని ఆదరిస్తారో, దేన్ని తిరస్కరిస్తారో దర్శకులకు అంతు చిక్కకపోవడంవల్లనే ఈవైఫల్యాలన్నీ.

శ్రీ సత్యా ఏజెన్సీస్

స్టాకిస్ట్సు మరియు డిస్ట్రిబ్యూటర్స్ :

అన్నిరకముల పెయింట్స్, ఎనామిల్స్, వాల్ పెయింట్స్

ప్రైమర్స్ మరియు సిమ్ పెయింట్స్ వగైరాలు

19/100, బాలాజీనగర్, నెల్లూరు-524 002

16-4-1984 సోమవారం
ఉ. 11-21 గం.లకు శుభారంభం

మేనేజింగ్ పార్టనర్ :	పార్టనర్ :
శ్రీ యం. అంజనేయులు,	శ్రీ పి. భాస్కర్‌నాయుడు,
రిటైర్డ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్; నెల్లూరు-2.	నెల్లూరు-2.

శ్రీ వి. టి. ఆర్. కృష్ణమూర్తి, మరియు శ్రీ యు. శ్రీరాములుగారల
ఆదరాభిమానములతో

శ్రీ సత్యా యేజెన్సీస్ రంగుల వ్యాపారం ఆరంభిస్తున్న శుభసందర్భంలో
దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ మా శుభాకాంక్షలు
—— అందజేయుచున్నాము ——

శ్రీ శ్రీనివాస హార్డ్‌వేర్ కమ్ పెయింట్స్-కోవూరు
శ్రీ మెంటా వెంకటేశ్వర్లు నెల్లూరు-2
శ్రీ కృష్ణా పెయింట్స్ నెల్లూరు-1
సింహపురి పెయింట్స్ అండ్ హార్డ్‌వేర్స్ నెల్లూరు-1.
లక్ష్మీనారాయణ పెయింట్స్ అండ్ హార్డ్‌వేర్స్ గూడూరు
శ్రీ సాయినాథా పెయింట్స్ అండ్ హార్డ్‌వేర్స్ గూడూరు
శివశక్తి హార్డ్‌వేర్స్ అండ్ పెయింట్స్ సూళ్ళూరుపేట
విజయలక్ష్మి హార్డ్‌వేర్స్- సూళ్ళూరుపేట
శ్రీ వి శిద్దారెడ్డి అండ్ కో- తిరుపతి
శ్రీ పి. సుధాకర్‌నాయుడు-నెల్లూరు రిటైర్డ్ పోలీసు ఆఫీసర్
శ్రీ కనుపర్తి శ్రీనివాసమూర్తి & బ్రదర్స్-
మూర్తి టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ – నెల్లూరు
ఏలూరు చంద్రశేఖరం బి.ఎ.ఎల్.ఎల్.బి.,గూడూరు
కె పాండురంగయ్య, బి.ఎ.బి.ఎల్. చార్టెడ్ అకౌంటెంట్-నెల్లూరు
తాతా ఏజెన్సీస్ పెయింట్స్- గుంటూరు
పి వెంకయ్యనాయుడు పెయింట్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు.గుంటూరు

ఎం. లక్ష్మీకాంతం ఉడ్ వర్క్ కాంట్రాక్టర్స్
అందం & సౌందర్య గుంటూరు
ఆర్. అంకమ్మ & కో. గుంటూరు
కొల్లూరు బ్రదర్స్ విశాఖపట్నం
వి. సత్యాసినాయుడు అనకాపల్లి
వి. జె ఎంటర్‌ప్రైజెస్ విశాఖపట్నం
శ్రీ జనరల్ ట్రేడర్స్ ,,
క్రైగ్ హార్డ్‌వేర్ కార్పొరేషన్ ,,
శ్రీ సత్యనారాయణ స్టోర్సు ,,
గంజి బ్రదర్సు సికింద్రాబాద్
సన్‌రైజ్ కెమికల్స్ పిడుగురాళ్ళ
షా కెమికల్స్ ,,
సింహపురి ఎంటర్‌ప్రైజస్ ,,
సన్‌షైన్ పెయింట్స్ యిండస్ట్రీస్ సత్తెనపల్లి
శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజస్ కాకినాడ
శ్రీ రాధాకృష్ణ జనరల్ స్టోర్సు విశాఖపట్నం
డా॥ శ్రీ పి ఎస్.ఆర్.కె. మూర్తి ఎం.బి.బి.ఎస్. నెల్లూరు-1
మహమ్మద్ హార్డ్‌వేర్సు నాయుడుపేట
నాగార్జున హార్డ్‌వేర్సు ,,
మాడంగా అలైడ్ పెయింట్స్ స్టోర్సు, నెల్లూరు-1

శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవములు

మూలపేట-నెల్లూరు 10-4-84 నుండి 20-4-84 వరకు

సేవార్థులు విచ్చేసి స్వామివారి దర్శనము చేసుకొని తీర్థప్రసాదములు స్వీకరించి వారి కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

- కార్యక్రమములు -

తేది	వారము	ఉదయం	(పేట ఉత్సవములు) ఉభయకర్తలు	రాత్రి	ఉభయకర్తలు
10-4-84	మంగళవారం			అంకురార్పణ	లేటు రొంతంరెడ్డి రామక్రిష్ణయ్య జ్ఞాపకార్థం మాదరన్ స్టోర్సు, నెల్లూరు
11-4-84	బుధవారం	ధ్వజారోహణము	శ్రీ టి. సుందరరామిరెడ్డి, B.A.B.L. అడ్వొకేటుగారు, నెల్లూరు	శేషవాహనము (నెల్లూరు ఉత్సవం)	శ్రీమతి వీరిశెట్టి వరదమ్మగారు పెద్దబజారు, నెల్లూరు
12-4-84	గురువారం	సూర్యప్రభ	శ్రీ వాగులపాటి వరదారెడ్డి (రెడ్డి అండ్ రెడ్డి, నెల్లూరు	హంస (నెల్లూరు ఉత్సవం)	శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డి, శ్రీ మాగుంట సుధాకరరెడ్డి శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజవీధి, నెల్లూరు
13-4-84	శుక్రవారం	యాళి	కీ॥శే॥ వమికి కోటయ్యగారి జ్ఞాపకార్థం అల్లుడు పెద్దినేని గోవిందయ్యగారు మూలాపేట, నెల్లూరు	చంద్రప్రభ (నెల్లూరు ఉత్సవం)	లేట్ శ్రీ ఇస్కా వెంకమ్మగారి జ్ఞాపకార్థం మనుమడు డా॥ ఇస్కా విజయకుమార్‌రెడ్డి, M.B.B.S., కాపువీధి, నెల్లూరు
14-4-84	శనివారం	చప్పరం	హోటల్ నవయుగ, ప్రొ : బెజవాడ నాగేశ్వరరావు పూర్ణా క్యాంటీన్ ఎదురు వీధి ట్రంకురోడ్, నెల్లూరు	హనుమంతుసేవ (నెల్లూరు ఉత్సవం)	
15-4-84	ఆదివారం	మోహిని	శ్రీ వంగాటి చంద్రశేఖరరెడ్డి వాహబ్‌పేట, నెల్లూరు	గరుడసేవ (నెల్లూరు ఉత్సవం)	శ్రీమతి దొడ్ల శంకరమ్మ భర్త శ్రీ దొడ్ల శేషారెడ్డిగారు రామమూర్తినగర్, నెల్లూరు
				మూలవర్లులకు పూలంగిసేవ	శ్రీ డి. భాస్కర్, శ్రీ యస్.వి. సుబ్బారావు శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ పెయింట్సు, సంతపేట-నెల్లూరు
16-4-84	సోమవారం	కళ్యాణము			
17-4-84	మంగళవారం	రథము	లేట్ మూతల సీతమ్మగారి వీలునామా ప్రకారం శ్రీ పేరేటి సుబ్బరాయుడు శ్రేష్ఠిగారు, చిన్నబజారు-నెల్లూరు	కళ్యాణము సా॥ గం॥ 6-00 ఏనుగు సా॥ 9 (పేట ఉత్సవం)	లేట్ శ్రీ సూరా వెంకటరెడ్డిగారి దానపత్రము ప్రకారం
18-4-84	బుధవారం	వెన్నెలాళి ఉత్సవం	కీర్తిశేషులు వేదం పద్మనాభయ్యగారి భార్య శ్రీమతి శేషమ్మగారు C/o. శ్రీ వేదం రంగనాథరావు ACTO	గుర్రం (పేట ఉత్సవం)	కీర్తిశేషులు శ్రీ పులిగోటి వెంకయ్యరెడ్డిగారి జ్ఞాపకార్థం భార్య శేషమ్మగారు అచ్యుతంవారివీధి, నెల్లూరు
19-4-84	గురువారం	తీర్థవారి	శ్రీ యం. ఆదినారాయణమూర్తి వాసు బుక్ డిపో, ట్రంకురోడ్, నెల్లూరు	పొన్నవాహనం (నెల్లూరు ఉత్సవం)	కీర్తిశేషులు శ్రీ మజ్జిగ శీతారామిరెడ్డి, సుబ్బమ్మ వారికుమారుడులేట్ శ్రీ దశరథరామిరెడ్డిగారి జ్ఞాపకార్థం కుమారుడు మజ్జిగమల్లికార్జునరెడ్డి మజ్జిగ చంద్రమౌళిరెడ్డి(ట్రస్టీ) కాపువీధి, నెల్లూరు
20-4-84	శుక్రవారం			అవరోహణం (చప్పరం)	శ్రీ నన్నపురెడ్డి వెంకటరెడ్డి సిటీ మెడికల్ స్టోర్సు ట్రంకురోడ్డు, నెల్లూరు.

: సాంస్కృతిక కార్యక్రమములు :

13-4-84 పొన్నవాడ శ్రీరామమూర్తి నాదస్వర కచ్చేరి

14-4-84 కుమారి గౌరి నృత్య ప్రదర్శన

16-4-84 కుమారి ప్రియవదన (సిసిఆర్టిస్ట్ మద్రాస్) నలందా డాన్సు అకాడమీ మేనేజింగ్ ట్రస్టీ, కూచిపూడి నాట్యప్రదర్శన

16-4-84 రాత్రి 7 గం నుండి 9 గం వరకు వి. వి. ఎస్. శాస్త్రశర్మ అండ్ పార్టీ (పొర్లపల్లె) వారిచే అన్నమాచార్య కీర్తనం గాత్రకచ్చేరి

రాత్రి 9 గం నుండి 11 గం వరకు మూలాపేట సింహ కళా ఆర్ట్సువారు సమర్పించు అపూర్వ వినోద ఉల్లాస ప్రదర్శనము

17-4-84 రాత్రి 7 గం నుండి 9 గం వరకు శ్రీ బాలత్రిపుర సుందరి నృత్య నికేతన వారి సహకారంతో 'కళాప్రియ' సమర్పించు గొప్ప శాస్త్రీయ కూచిపూడి నాట్య ప్రదర్శన "నాట్యమయూరి" బాలవ రతి మద్దాల అపర్ణ అండ్ పార్టీ వారిచే

రాత్రి 9 గం నుండి 11 గం వరకు శ్రీ హనుమంతరావు (అన్నమాచార్య కళాక్షేత్రము)

18-4-84 రాత్రి 7 గం నుండి 9 గం వరకు కుమారి వి.వి.వాణి అండ్ పార్టీ గాత్రకచ్చేరి

రవి కళాశాల విద్యార్థి బృందం వారిచే "వర్షయాగం" నాటిక ప్రదర్శించబడును (ఆర్గనైజర్ దాట్ల నరసింహారావు కౌన్సిలర్)

19-4-84 శ్రీ శ్రీనివాస నాట్యమండలి వారిచే "శ్రీకృష్ణ రాయభారము" నాటకము ప్రదర్శించబడును

20-4-84 శ్రీ శ్రీనివాస కళాక్షేత్రము వారిచే "శ్రీ శ్రీనివాస కళ్యాణము" నాటకము ప్రదర్శించబడును.

21-4-84 రసమంజరి ఆర్ట్సు మూలాపేట మిత్రమండలి వారిచే నాటికలు ప్రదర్శించబడును.

భవదీయులు: శ్రీ వేణుగోపాలస్వామివారి వంశపారంపర్య ధర్మకర్తలు: ఆనం వెంకటరెడ్డి ఎం.ఎల్.ఎ, మేనేజింగ్ ట్రస్టీ, తుమ్మల సుబ్బారెడ్డి, ఆనం చంద్రశేఖరరెడ్డి, మన్నెం లక్ష్మీనాథరెడ్డి, మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, ట్రస్టీలు మేనేజరు: ఎ. విద్యార్థి

Edited, Printed & Published by N. BrahMamamurthy at the Zamin Ryot Press, Chipprajuvari Street, Nellore (A. P.)